ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 03, మార్చి 2026 16 పేజీలు





16వ పేజీలో...

## సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు...

ఇతరులకు ఇబ్బందులను కలిగించకుండా జరుపుకోవాలి

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు

ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



# దుబాయ్‌లో ఇరుక్కుపోయిన.. మంత్రి తుమ్మల

16 లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం పశ్చిమాసియాను వణికిస్తోంది. ఆ యుద్ధ ప్రభావం ప్రపంచంలో అనేక దేశాలపై పడుతుంది. ముఖ్యంగా మన దేశం నుండి ఇతర దేశాలకు వెళ్లాలంటే గల్ఫ్ దేశాల మీదుగా వెళ్లాల్సి ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న తమ బంధువులు, స్నేహితుల ఏ విధంగా ఉన్నారోనని ఖమ్మం నగరానికి చెందిన పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుబాయ్, కువైట్ ఖతార్ లాంటి దేశాలలో ఖమ్మం నగరానికి చెందిన పలువురి బంధువులు నివసిస్తున్నారు. ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా సంయుక్తంగా చేస్తున్న దాడులు నేపథ్యంలో వారి పరిస్థితిపై ఇక్కడ వారు వాకబ్ చేస్తున్నారు. గల్ఫ్ దేశాలపై జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రెండు రోజులుగా నగరంలోని పలువురు భయాందోళన గురిచేస్తుంది అదే విధంగా ఖమ్మం శాసనసభ్యుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల





విలవిలలాడుతున్న వన్య ప్రాణులు

పర్యావరణం సర్వనాశనం

జాడ లేని ఫైర్ లైన్లు

నిర్లిప్తత మధ్య అటవీశాఖ

2వ పేజీలో...

# వనంలో వన్య ప్రాణుల మరణ మృదంగం

## పచ్చని అడవిలో రాజుకున్న కార్చిచ్చు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 02:** అశ్వాపురం మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి గుట్టల మీద కార్చిచ్చు రగులుతుంది. పశువుల కాపరులు, ధూమపాన ప్రియులు నిప్పును ఆర్పకుండా ఎండి రాలిపోయిన ఆకులపై పడవేయడంతో అగ్గి అంటుకొని మంటలు వ్యాపించి పెద్ద మొత్తంలో అడవులకు నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికే తుమ్మల చెరువు కుర్వాపల్లి కొత్తూరు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గుట్టలపై అగ్గి రగులుతుంది. ఎండాకాలంలో అధికంగా ఉన్న ఉష్ణోగ్రత వలన, మానవ తప్పిదాల వలన ధూమపాన ప్రియులు తాగి విసిరేసిన చుట్ట, బీడీ, సిగరెట్ వలన త్వరితగతిన ఈ అగ్గి రాజుకొని అడవులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

**విలవిలలాడుతున్న వన్యప్రాణులు**

అడవిలో చెలరేగిన మంటల వలన ఆ ప్రాంతంలో నివసించే వన్యప్రాణులు విలవిలాడిపోతున్నాయి. చుట్టుముట్టిన మంటతో ఎటుపోవాలో దిక్కు తోచని

# హత్యాయత్నానికి దారితీసిన భూకబ్జా

ప్రశాంత్ నగర్‌లో భూకబ్జా ముఠా అరాచకం

పెట్రోల్ పోసి చంపేందుకు యత్నం!

మహిళా ముఠాపై టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు..

**కొత్తగూడెం క్రైమ్, మార్చి 2 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రశాంత్ నగర్ పంచాయతీ పరిధిలో భూ వివాదం ముదిరి, చివరకు ప్రాణాలు తీసే స్థాయికి చేరింది. హక్కు పత్రాలు ఉన్న యజమానిని బెదిరించడమే కాకుండా, పెట్రోల్ పోసి చంపేందుకు ప్రయత్నించిన దారుణ ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామవరం టూ టౌన్ సీఐ డి. ప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన వివరాల్లోకి వెళ్తే.. బాధితురాలు ఇల్లుటూరి శైలజకు రామవరం ప్రశాంత్ నగర్‌లోని సర్వే నంబర్ 444లో 780 గజాల సొంత స్థలం ఉంది. దానికి సంబంధించి అన్ని రకాల ప్రభుత్వ, రెవిన్యూ పత్రాలు ఆమె వద్ద సిద్ధంగా ఉన్నాయి. ఈ క్రమంలో తన స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి శైలజ కూలీలను పెట్టి పనులు చేయిస్తుండగా, సి.ఆర్.పి క్యాంప్ ప్రాంతానికి

2 లో..

# పది పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

ఈనెల 14 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు

పోలీస్ స్టేషన్ల కు చేరిన సెట్।

ప్రశ్నాపత్రాల బండిల్స్

ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక సిట్టింగ్ స్క్వాడ్

సి ఎస్, డిఓల నియామకం పూర్తి

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ



2వ పేజీలో...

## వనంలో వన్య ప్రాణుల మరణ మృదంగం

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థితిలో అవి చేసే రోదన అంతా ఇంతా కాదని గగ్గోలు పెడుతున్నాయని స్థానిక పరిసర ప్రాంతాల్లో సంచరించే ప్రజలు చెబుతున్నారు. ఈ మంటలలో అటవీ సంపద నాశనంతో పాటు వన్యప్రాణుల మరణాలు, పర్యావరణం సర్వనాశనం అయిపోతుంది.

**వైల్డ్ లైఫ్, ఫైర్ లైన్స్ ఎక్కడ..?**

ఒక మారుమూల గ్రామానికి రోడ్డు వేయాలంటే సవా లక్ష అనుమతులు కావాలని, వైల్డ్ లైఫ్ జోన్ లో ఈ ప్రాంతం ఉందని సాకులు చెప్పే అటవీ అధికారులు, వైల్డ్ లైఫ్ సిబ్బంది ఈ వైల్డ్ లైఫ్ లో నివసించే మూగజీవాలు మరణిస్తుంటే అగ్గిలో మాడి మసైపోతాఉంటే ఎక్కడ ఉన్నారో ఏమి చేస్తున్నారో కూడా అర్థం కావట్లేదని పర్యావరణ, ప్రేమికులు, వన్య ప్రాణుల ప్రేమికులు వాపోతున్నారు. నోరున్న ప్రజలకు రహదారి సౌకర్యానికి సేవ చేయక, నోరులేని జీవాలు, మహా వృక్షాలు అగ్గిలో దగ్ధమైపోతుంటే వాటిని రక్షి చలేక అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని వారు దుమ్మెత్తి పోస్తున్నారు. వనంలో వన్యప్రాణుల మరణ మృదంగాన్ని వారు ఆస్వాదిస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు., వన సంపదను కాపాడుకునేందుకు వన్యప్రాణులకు నష్టం జరగకుండా ఉండేందుకు అటవీశాఖ అనుసరించే పద్ధతి ఎందుకు గాడి తప్పిందని, గతంలో అటవీ ప్రాంతంలో ఫైర్ లైన్స్ ఏర్పాటు చేశారని కాలిబాటలో ఐదు మీటర్ల వెడల్పుతో వీటిని ఏర్పాటు చేసి, ప్రతి ఐదు మీటర్ల కు ఒక లైన్ ఏర్పాటు చేసేవారని, చుట్టుపక్కల ఉన్న ఎండిన ఆకులను ఈ బాట నుండి వేరుచేసి ప్రమాదాన్ని నివారించేవారని, కనీసం అధికారులు అగ్గిలో అడవి ఆహుతి అయితున్నా కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అటవీ అధికారులు నిర్లిప్తత ను విడనాడాలని, పెను నష్టం జరగకముందే రానున్న కాలంలో అధికంగా పెరిగే ఉష్ణోగ్రతల రీత్యా ఎక్కువగా అడవి పెద్ద మొత్తంలో దగ్ధం అయ్యే పరిణామాల దృష్ట్యా అటవీ శాఖ అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకొని, అటవీ పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి గుట్టల మీద ఫైర్ లైన్స్ ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు పరిస్థితిని అటవీశాఖ అధికారులు సమీక్షించాలని ఇలా జరిగితేనే అడవులు దగ్ధం కాకుండా అటవీ సంపదను వన్య ప్రాణులను సంరక్షించిన వారమైతామని, అధికారులు ఆ దిశగా అడుగులు వేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

## పది పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు సోమవారం సెట్ 1 ప్రశ్నాపత్రాల బండిల్స్ పోలీస్ స్టేషన్ కు చేరడంతో సిఎస్, డి వో లు స్టేషన్స్లో భద్రపరిచారు. విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ప్రీ ఫైనల్ 1,2 పరీక్షలు పూర్తయ్యాయి. ఈ సంవత్సరం నవంబర్ నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఉదయం పాఠశాల సమయానికి ముందు సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తర్వాత గంటసేపు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ప్రత్యేక తరగతుల సందర్భంగా సాయంత్ర సమయంలో అల్పాహారం కూడా విద్యార్థులకు అందించారు. 20 మంది విద్యార్థులకు ఒకరు చొప్పున ఇన్విజిలేటర్స్ ను నియమించారు. సర్కిల్ సిబ్బందిని నియమించారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రానికి ఒక సీఎస్, ఒక డిఒను నియమించారు. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, విద్యుత్, ఫర్నిచర్ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులు సూచించారు. ప్రస్తుతము ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. ఇవి పూర్తి కాగానే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

## హత్యాయత్నానికి దారితీసిన భూకబ్జా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒక మహిళా ముఠా అకస్మాత్తుగా దాడికి దిగింది.

**పెట్రోల్ బాటిళ్లతో బీభత్సం**

నిర్మాణ పనులను అడ్డుకున్న కొర్లపాటి పందారి, మాధవి, లక్ష్మీ ్, శిల్ప, జయమ్మ, లోతు సంగీత, తబిత, అమృతయ్య, రఘు, వృధ్వి అనే వ్యక్తులు శైలజపై దాడికి ప్రయత్నించారు. పెట్రోల్ బాటిళ్లతో వచ్చి, తమపై తాము పోసుకుని చనిపోతామని బెదిరించడమే కాకుండా.. అత్యంత ప్రమాదకరంగా బాధితురాలిపై కూడా పెట్రోల్ పోసి హతమార్చడానికి ప్రయత్నించారు. ఈ అరాచకానికి కొర్లపాటి రఘు, లోతు కార్తీక్ (అలియాస్ బబ్లు), పాపాలు వెనకుండి ప్రోత్స హించినట్లు బాధితురాలు ఆరోపించారు.

**రంగంలోకి దిగిన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు**

ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిన బాధితురాలు శైలజ వెంటనే కొత్తగూడెం టూ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. సీఐ ప్రతాప్ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, నిందితులపై వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి కేసు నమోదు చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, మహిళా ముఠాలను అడ్డుపెట్టుకుని భూదందాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం," అని సీఐ ప్రతాప్ స్పష్టం చేశారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు

**పలిమెల మండల కేంద్రంలో**

**నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**

**పలిమెల, మార్చి 02, ప్రభాత వార్త :**



మహామనీషి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు గారి 89వ జయంతి వేడుకలు పలిమెల మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.

ఈ వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందెర రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

**నివాళులర్పించిన నేతలు......**

కార్యక్రమంలో భాగంగా శ్రీపాద రావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి గారితో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పేదల పెన్నిధి శ్రీపాద రావు......ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న మాట్లాడుతూ.. శ్రీపాద రావు గారు ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన స్పీకర్గా ఉన్న సమయంలోనే కాకుండా, సామాన్య కార్యకర్తగా ఉన్నప్పుడు కూడా ప్రజల కష్టాల్లో తోడున్నారని గుర్తు చేసుకున్నారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**యువతకు స్ఫూర్తిప్రదాత.......**

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందెర రాజేందర్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, అంకితభావం కలిగిన రాజకీయాలకు శ్రీపాద రావు గారు నిలువుటద్దమని అన్నారు. నేటి యువ నాయకత్వం ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అనంతరం పలిమెల సర్పంచ్ జవ్వాజీ పుష్పలత గారు మాట్లాడుతూ, పలిమెల మండల అభివృద్ధిలో ఆయన వేసిన అడుగులు ఇప్పటికీ మార్గదర్శకాలని పేర్కొన్నారు.

**విజయవంతమైన వేడుకలు....**

ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీపాద రావు గారి నామస్మరణతో పలిమెల కేంద్రం మారుమోగింది.

## తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**కాటారం, మార్చి 2, ప్రభాతవార్త**



విలువల రాజకీయాలకు నిలువుటద్దం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 91వ జయంతి వేడుకలను సోమవారం కాటారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీపాదరావు కాటారం మండలం ధన్వాడ గ్రామంలో జన్మించి, సర్పంచ్ స్థాయి నుండి శాసనసభ స్పీకర్ స్థాయి వరకు ఎదిగిన తీరు నేటి తరానికి ఆదర్శమని కాటారం తాసిల్దార్ ఏ నాగరాజు పేర్కొన్నారు. మండల రెవెన్యూ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు శ్రీపాదరావు గారి అభిమానులు పాల్గొన్నారు.

## ఒడిపిలవంచలో ఘనంగా శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు

**పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ**

**శ్రీపాద రావు ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలి**

**ఒడిపిలవంచ ఉప సర్పంచ్ ఇసునం మహేందర్**

**కాటారం, మార్చి 2, ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను ఒడిపిల వంచ గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉప సర్పంచ్ ఇసునం మహేందర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దావు భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమేడ పోచయ్య, కొత్త మూర్తి, కొలుగూరి స్వామి, వావిళ్ల శ్రీనివాస్, ఇసునం రాజబాబు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధన్వాడలో ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు

**నిస్వార్థ ప్రజాసేవకుడిగా శ్రీపాద రావు చిరస్మరణీయుడు**

**ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్**

**కాటారం, మార్చి 2, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను సోమవారం ఆయన జన్మస్థలమైన ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి మరియు పాలకవర్గ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్ మాట్లాడుతూ... ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి, సర్పంచ్ స్థాయి నుండి అసెంబ్లీ స్పీకర్ స్థాయి వరకు ఎదిగిన శ్రీపాద రావు ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రాజకీయాల్లో విలువలతో కూడిన పాలనను అందించిన అరుదైన నాయకుడు ఆయనని, తన సొంత గ్రామమైన ధన్వాడ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేమని గుర్తు చేసుకున్నారు. ఆయన 1964 నుండి 1983 వరకు వరుసగా మూడుసార్లు ధన్వాడ సర్పంచ్గా ఎన్నికై ఏకగ్రీవంగా సేవలందించారని, ఆ సమయంలో గ్రామం ఎన్నో అవార్డులను అందుకుందని ఆయన పేర్కొన్నారు.

# వనంలో వన్య ప్రాణుల మరణ మృదంగం

## పచ్చని అడవిలో రాజుకున్న కార్చిచ్చు

## విలవిలలాడుతున్న వన్య ప్రాణులు

## పర్యావరణం సర్వనాశనం జాడ లేని ఫైర్ లైన్లు

## నిర్లిప్తత మధ్య అటవీశాఖ

*అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 02:*

అశ్వాపురం మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి గుట్టల మీద కార్చిచ్చు రగులుతుంది. పశువుల కాపరులు, ధూమపాన ప్రియులు నిప్పును ఆర్పకుండా ఎండి రాలిపోయిన ఆకులపై పడవేయడంతో అగ్గి అంటుకొని మంటలు వ్యాపించి పెద్ద మొత్తంలో అడవులకు నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికే తుమ్మల చెరువు కుర్వాపల్లి కొత్తూరు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గుట్టలపై అగ్గి రగులుతుంది. ఎండాకాలంలో అధికంగా ఉన్న ఉష్ణోగ్రత వలన, మానవ తప్పిదాల వలన ధూమపాన ప్రియులు తాగి విసిరేసిన చుట్ట,బీడీ,సిగరెట్ వలన త్వరితగతిన ఈ అగ్గి రాజుకొని అడవులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

**విలవిలలాడుతున్న వన్యప్రాణులు**

అడవిలో చెలరేగిన మంటల వలన ఆ ప్రాంతంలో నివసించే వన్యప్రాణులు విలవిలాడిపోతున్నాయి. చుట్టుముట్టిన మంటతో ఎటుపోవాలో దిక్కు తోచని స్థితిలో అవి చేసే రోదన అంతా ఇంతా కాదని గగ్గోలు పెడుతున్నాయని స్థానిక పరిసర ప్రాంతాల్లో సంచరించే ప్రజలు చెబుతున్నారు. ఈ మంటలలో అటవీ సంపద నాశనంతో పాటు వన్యప్రాణుల మరణాలు,పర్యావరణం సర్వనాశనం అయిపోతుంది.

**వైల్డ్ లైఫ్,ఫైర్ లైన్స్ ఎక్కడ..?**

ఒక మారుమూల గ్రామానికి రోడ్డు వేయాలంటే సవా లక్ష అనుమతులు కావాలని,వైల్డ్ లైఫ్ జోన్ లో ఈ ప్రాంతం ఉందని సాకులు చెప్పే అటవీ అధికారులు, వైల్డ్ లైఫ్ సిబ్బంది ఈ వైల్డ్ లైఫ్ లో నివసించే మూగజీవాలు మరణిస్తుంటే అగ్గిలో మాడి మసైపోతాఉంటే ఎక్కడ ఉన్నారో ఏమి చేస్తున్నారో కూడా అర్థం కావట్లేదని పర్యావరణ, ప్రేమికులు,వన్య ప్రాణుల ప్రేమికులు వాపోతున్నారు. నోరున్న ప్రజలకు రహదారి సౌకర్యానికి సేవ చేయక, నోరులేని జీవాలు, మహా వృక్షాలు అగ్గిలో దగ్ధమైపోతుంటే వాటిని రక్షి ంచలేక అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని వారు దుమ్మెత్తి పోస్తున్నారు.వనంలో వన్యప్రాణుల మరణ మృదంగాన్ని వారు ఆస్వాదిస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు.,వన సంపదను కాపాడుకునేందుకు వన్యప్రాణులకు నష్టం జరగకుండా ఉండేందుకు అటవీశాఖ అనుసరించే పద్ధతి ఎందుకు గాడి తప్పిందని,గతంలో అటవీ ప్రాంతంలో ఫైర్ లైన్స్ ఏర్పాటు చేశారని కాలిబాటలో ఐదు మీటర్ల వెడల్పుతో వీటిని ఏర్పాటు చేసి, ప్రతీ ఐదు మీటర్ల కు ఒక లైన్ ఏర్పాటు చేసేవారని,చుట్టుపక్కల ఉన్న ఎండిన ఆకులను ఈ బాట నుండి వేరుచేసి ప్రమాదాన్ని నివారించేవారని, కనీసం అధికారులు అగ్గిలో అడవి ఆహుతి అయితున్నా కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అటవీ అధికారులు నిర్లిప్తత ను విడనాడాలని,పెను నష్టం జరగకముందే రానున్న కాలంలో అధికంగా పెరిగే ఉష్ణోగ్రతల రీత్యా ఎక్కువగా అడవి పెద్ద మొత్తంలో దగ్ధం అయ్యే పరిణామాల దృష్ట్యా అటవీ శాఖ అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకొని, అటవీ పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి గుట్టల మీద ఫైర్ లైన్స్ ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు పరిస్థితిని అటవీశాఖ అధికారులు సమీక్షి ంచాలని ఇలా జరిగితేనే అడవులు దగ్ధం కాకుం డా అటవీ సంపదను వన్యప్రాణులను సంరక్షి ంచిన వారమై తామని, అధికారులు ఆ దిశగా అడుగులు వేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.



# హత్యయత్నానికి దారితీసిన భూకబ్జా...

## ప్రశాంత్ నగర్‌లో భూకబ్జా ముఠా అరాచకం

## పెట్రోల్ పోసి చంపేందుకు యత్నం!

## మహిళా ముఠాపై టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు..

## సీఐ ప్రతాప్ కఠిన చర్యలు

*కొత్తగూడెం క్రైమ్, మార్చి 2 ప్రభాతవార్త:*

పట్టణంలోని ప్రశాంత్ నగర్ పంచాయతీ పరిధిలో భూ వివాదం ముదిరి, చివరకు ప్రాణాలు తీసే స్థాయికి చేరింది. హక్కు పత్రాలు ఉన్న యజమానిని బెదిరించడమే కాకుండా, పెట్రోల్ పోసి చంపేందుకు ప్రయత్నించిన దారుణ ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామవరం టూ టౌన్ సీఐ డి. ప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన వివరాల్లోకి వెళ్తే.. బాధితురాలు ఇల్లుటూరి శైలజకు రామవరం ప్రశాంత్ నగర్‌లోని సర్వే నంబర్ 444లో 780 గజాల సొంత స్థలం ఉంది. దానికి సంబంధించి అన్ని రకాల ప్రభుత్వ, రెవిన్యూ పత్రాలు ఆమె వద్ద సిద్ధంగా ఉన్నాయి. ఈ క్రమంలో తన స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి శైలజ కూలీలను పెట్టి పనులు చేయిస్తుండగా, సి.ఆర్.పి క్యాంప్ ప్రాంతానికి చెందిన ఒక మహిళా ముఠా అకస్మాత్తుగా దాడికి దిగింది.పెట్రోల్ బాటిళ్లతో భీభత్సంనిర్మాణ పనులను అడ్డుకున్న కొర్లపాటి పండారి, మాధవి, లక్షీ ్మ, శిల్ప, జయమ్మ, లోతు సంగీత, తబిత, అమృతయ్య, రఘు, పృధ్వి అనే వ్యక్తులు శైలజపై దాడికి ప్రయత్నించారు. పెట్రోల్ బాటిళ్లతో వచ్చి, తమపై తాము పోసుకుని చనిపోతామని బెదిరించడమే కాకుండా.. అత్యంత ప్రమాదకరంగా బాధితురాలిపై కూడా పెట్రోల్ పోసి హతమార్చడానికి ప్రయత్నించారు. ఈ అరాచకానికి కొర్లపాటి రఘు, లోతు కార్తీక్ (అలియాస్ బబ్లు), పాషాలు వెనకుండి ప్రోత్సహించినట్లు బాధితురాలు ఆరోపించారు.రంగంలోకి దిగిన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిన బాధితురాలు శైలజ వెంటనే కొత్తగూడెం టూ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. సీఐ ప్రతాప్ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, నిందితులపై వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి కేసు నమోదు చేశారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, మహిళా ముఠాలను అడ్డుపెట్టుకుని భూదందాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు. నిందితులపై కఠిన చర్యలు

# ప్రజా శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు ధైర్యంగా ముందుకు రావాలి

## గంజాయిని శాశ్వతంగా నిర్మూలించేందుకు ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలి

## తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## కొత్తగూడెం డి.ఎస్.పి ఎల్ ఆదినారాయణ రూ 10 లక్షల గంజాయిని పట్టుకున్న చంద్రుగొండ పోలీసులు

*చంద్రుగొండ ప్రభాతవార్త*

ప్రజలు యువత మత్తు పదార్థాలకు బానిసలు అవ్వకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ధైర్యంగా ముందుకు వచ్చి తమ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవాలని కొత్తగూడెం డి.ఎస్.పి ఎల్ ఆదినారాయణ అన్నారు. సోమవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు రూ 10 లక్షల 50 వేల విలువ గల గంజాయిని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసిన ఘటనపై కొత్తగూడెం డి.ఎస్.పి ఎల్ ఆదినారాయణ మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు..

ఏ1 మేకల శ్రీనివాసరావు, ఊర్మిళ నగర్, భవానిపురం, విజయవాడ ఏ2 కారం లక్ష ్మయ్య గురుకుపల్లి మల్కానగిరి చెమిలి ఒరిస్సా, ఏ3 మైనర్ బాలుడు మల్కాన్గరి, ఒడిశా. అని తెలిపారు. వారి వద్ద నుంచి 21.150 కేజీల గంజాయి, విలువ రూ 10,50,000 , ద్విచక్ర వాహనం, మూడు సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 2025 జనవరి నుండి ఇప్పటివరకు సుమారుగా 85 కేసులలో 33 కోట్ల 55 లక్షల రూపాయల విలువ గల 6739 కిలోల గంజాయిని జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.ఎస్.పి తెలిపారు. ఇప్పటికే గంజాయి కేసులతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులపై పిడియాక్టులను నమోదు చేసి జైలుకు తరలించడం జరిగిందని, మరో ముగ్గురికి సంబంధించిన ఆస్తులను కూడా జప్తు చేయడం జరిగిందన్నారు. మరికొంతమందిపై పీడియాక్టు నమోదు చేసేందుకు పోలీసులు జాబితాను సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఇట్టి గంజాయిని పట్టుకోవడంలో కృషి చేసిన కొత్తగూడెం సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బంది, చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ప్రవర్తనను నిరంతరం గమనించాలన్నారు. తమ పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాలు గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్నట్టు సమాచారం అందిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించి ప్రజాసేసుకు సహకరించాలని కోరారు.







# గుప్త నిధుల తవ్వకాల్లో నిందితుల అరెస్ట్

## జేసిబి, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

*పెనుబల్లి, మార్చి 02, ప్రభాతవార్త*

గతనెల 25వ తేదీన సాయంత్రం బ్లూ కోర్టు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామంలో ఓ పత్తి చేలో భూగర్భంలో దాగి ఉన్నట్లు భావించి బంగారు నిధులు (గుప్త నిధులు) ఉన్నాయని తవ్వకాలు ప్రారంభించినట్లు తెలుసుకున్నారు. సమాచారం



అందుకున్న విఎం. బంజర్ ఎస్సై కె. వెంకటేష్ పోలీస్ సిబ్బందితో దాడి చేయగా నిందితులు పరారయ్యారు. సంఘటనా స్థలంలో లభించిన ఒక జేసిబి, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకున్నారు. సోమవారం వీయం. బంజర్ పోలీస్ స్టేషన్లో సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం, విఎం. బంజర్ ఎస్సై వెంకటేష్ విలేకర్లతో మాట్లాడుతూ గుప్త నిధుల సంఘటనలో కారకులైన తొమ్మిది మంది నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. వీరిలో చిక్కుమళ్ళ తిరుపతిరావు, కండే గోపాలరావు, భాషబోయిన రాజయ్య, వీరమళ్ళ రాధాకృష్ణ, కట్టేబోయిన మోహన్రావు, మర్రి గంగయ్య, గొర్రెపాటి నాగేశ్వరరావు, గంధసిరి మల్లయ్య, జక్కంపూడి రవి అను వారలను పోలీస్లు అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించనున్నట్లు సీఐ తెలిపారు.

# బంగారం చోరీ కేసులో దొంగ అరెస్ట్

*పెనుబల్లి, మార్చి 02, ప్రభాతవార్త*

విఎం. బంజర్ సెంటర్లో ఆచారి జ్యూయలరీస్ షాప్ లో గత నెల 07వ తేదీన పట్ట పగలు చోరీ జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఓ వ్యక్తిని అనుమానించారు. ఆదివారం విఎం. బంజర్ బస్టాండ్ కు ఎదురుగా



వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి పోలీస్ లను చూసి, అనుమానంగా ప్రవర్తించడంతో పోలీస్ లు అదుపులోకి తీసుకుని విచారించగా విఎం. బంజర్ లోని బంగారు షాప్ లో 36 గ్రాముల విలువైన 9 బంగారు ఉంగరాలు అపహరించినట్లు నిందితుడు అంగీకరించాడు. బంగారు ఉంగరాలను తిరువూరులోని లావణ్య కృష్ణ ఫైనాన్స్ వద్ద తనఖా పెట్టినట్లు నిందితుడు తెలిపాడు. వీటి విలువ సుమారు లక్షా ఇరవై వేలు ఖరీదు ఉంటుందని సీఐ ముత్తు లింగం, ఎస్సై వెంకటేష్ సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. తనఖా పెట్టిన బంగారాన్ని విఎం. బంజర్ పోలీస్ లు స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలిస్తున్నట్లు సిఐ ముత్తు లింగం తెలిపారు.



## మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం

**గాంధీచౌక్, ప్రభాతవార్త:**

ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ మహంకాళి రామాచారి దాదాపుగా 25 సంవత్సరాలుగా మెకానిక్ వృత్తిలో కొనసాగుతున్నాడు .గత నెల రోజుల క్రితం కంటి ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. డాక్టర్లు సూచన మేరకు దాదాపుగా రెండు నెలలు విశ్రాంతి అవసరమని తెలిపినారు .దీంతో రామాచారి కి యూనియన్ తరుపున సహాయ సహకారాలు అందించాలని కోరారు.కమిటీ సభ్యులు సూచనల మేరకు సోమవారం 15వేల రూపాయలు చెక్కును ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ పట్టణ సహాయ కార్యదర్శి గడ్డం లాలయ్య ప్రచార కార్యదర్శి తూము సత్యం ల చేతుల మీదుగా రామాచారి కి చెక్కును అందించినారు . సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు వంగాల కొండలరావు మాట్లాడుతూ మెకానికల్ అందరిని



అసంఘటిత కార్మికులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మురళి ,నాగేశ్వరరావు ,అబ్బాస్ ,వెంకట్ ,చాందు ,నరేష్ ,శేషు ,మీరా తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

**– బ్రాంచ్‌ను ప్రారంభించిన బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి**

**ఖమ్మం మార్చి 2, ప్రభాతవార్త:**

భద్రాద్రి బ్యాంకు మయూరి సెంటర్ బ్రాంచ్, నెహ్రూ నగర్ శాఖను, శ్రీకృష్ణనగర్ కృషి భవన్ రోడ్ లోకి మార్చడం జరిగినది. ఈ నూతన ప్రాంగణమును బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భముగా జిల్లా సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహంకాళి శృతి స్ట్రాంగ్ రూమ్ ను ఎ టి ఎం ను ప్రారంభించారు. క్యాష్ కౌంటర్ ను పొట్ల శ్రీకాంత్ , మేనేజర్ కాబిన్ ను వైస్ చైర్మన్ సన్నే ఉదయ్ ప్రతాప్ , రీజినల్ ఖిమేనేజర్ కేబిన్ ను మల్లెంపాటి సత్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బ్యాంక్ వైస్ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వర రావు , డైరెక్టర్స్ దేవత రాజా రావు , మద్ది



పిచ్చయ్య , కర్లపూడి నర్మద , రాజ్ పురోహిత్ చెన్ సింగ్ , రంగా శ్రీనివాస రావు , దారా జీవన్ రామ్ , ఏ జీ ఎం శ్రీనివాస రావు , మేనేజర్ నాగుబండి నరసింహా రావు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి

**– మాజీ ఎమ్మెల్యే, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, గుండా సత్యనారాయణ రెడ్డి డిమాండ్**

**ఖమ్మం అర్బన్, మార్చి 2(ప్రభాతవార్త):**

ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని వెలుగుమట్లలో 31 ఎకరాల భూదాన భూమిలో600నుండి 700మంది పేదలు ఇండ్లు వేసుకుని ఎనిమిది సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న వారిని రాష్ట్ర ప్రభుత్వము కలెక్టర్, ముగ్గురు మంత్రులు కలిసి, పోలీసులను ఉపయోగించి,ధ్వంసం చేయడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, వెలుగుమట్ల ఇండ్ల నిర్మాణ నాయకులు గుండా సత్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇండ్లు కోల్పోయి, రోడ్డున పడ్డ బాధితులకు తక్షణమే వెలుగుమట్లలోనే వారు నివాసం ఉంటున్న స్థలాలలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, నిర్మించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. పేదలు కష్టపడి కూడా పెట్టుకున్న డబ్బుతో పాటుగా వారి కుటుంబాలు అనే స్త్రీల మెడలపై ఉన్న బంగారు ఆభరణాలను అమ్ముకొని, కుదవ పెట్టుకొని లేదా వడ్డీలకు అప్పులు చేసుకుని, అవసరమైన డబ్బు సమకూర్చుకొని తమ ఇండ్లను నిర్మించుకున్నారని, వాటిని ప్రభుత్వం, పోలీసులు కలిసి కూలగొట్టి, వారిని రోడ్డున పడేసి, అనాథలను చేయటం దుర్మార్గమని వారు విమర్శించారు. భూదాన భూములు పేద ప్రజలకు చెందుతాయని, భూస్వాములకు జాగేదారులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చందవని, భూదాన భూములలో అరవై ఎకరాలలో, 31 ఎకరాలు మాయం చేశారని, భూ కబ్జాదారుల మీద చర్యలు తీసుకోకుండా, పేద ప్రజల మీద కక్షగట్టి, తప్పుడు విధానాలకు ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారు ఫిబ్రవరి 15వ తేదీ లోపు బాధితులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని, న్యాయం చేస్తామని, ప్రజల్ని నమ్మించినారని, కనుక, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పేద ప్రజలకు న్యాయం చేయాలని వెలుగుమట్లలోనే వారికి ఇల్లులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 2018



సంవత్సరం నుండి 8 సంవత్సరాలుగా వెలుగు మట్లలో పేదలు ఇండ్లు నిర్మాణం చేసుకొని ఉంటుంటే, ప్రభుత్వం ఏం చేసిందని, వారికి ఎందుకు న్యాయం చేయలేదని, నేడు ఫిబ్రవరి 24,25 తేదీల్లో కూలకొట్టటం దేనికి నిదర్శనమని, దానికి సమాధానం కలెక్టర్, మంత్రులు, రేవంత్రెడ్డి ప్రభుత్వం సమాధానంచెప్పాలని వారు డిమాండ్ చేశారు. నివాసముంటున్న వారు పేద ప్రజలనీ,ఆ భూమి కూడా ప్రభుత్వ భూమి అయినందున దానిలో నివాసము ఉండటానికి పేద ప్రజలకు సహజంగానే అర్హత ఉంటుందని వారు తెలిపారు. మోసాలకు గురైన అమాయక ప్రజలను నకిలీ పట్టాల పేరుతో శిక్షి ంచడం సరైన కాదని వారు విమర్శించారు. భూదాన భూములలో ఇండ్లను కూల్చివేసిన వారందరికీ వెంటనే ఆ భూముల్లోనే ఇళ్ల స్థలాలను కేటాయించాలని, అర్హత కల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలాలు, ఇండ్లు కేటాయించేటప్పుడు ప్రభుత్వం సాధారణంగా అమలు జరిపే నిబంధన లను కొంత సడలించి ఇండ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన ప్రతినిధి బృందంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, సి వై పుల్లయ్య, జీరామయ్య, ఆవుల అశోక్, సిహెచ్ శిరోమణి,టి ఝాన్సీ, పి శోభ,ఆవుల మంగతాయి, కె శ్రీనివాస్,మలీదు నాగేశ్వరరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు, వరగాని కోటేశ్వరరావు, నిర్వాసితులు ఎస్ కళ్యాణి, ఎం అనిత, ఎన్ కవిత, చేరిన ప్రశాంతి లక్షి ్మ వెంకటేశ్వర్లు కోటేశ్వరరావు సతీష్ జంగం రామచంద్రయ్య చెరుకుపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల సంరక్షణ చట్టాలపై మహిళలకు అవగాహన

**– చట్టాలపై అవగాహన కల్పించిన పారా లీగల్ వాలంటీర్ రమణారెడ్డి**

దుమ్ముగూడెం ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 పురస్కరించుకుని మార్చి ఒకటో తారీకు నుండి ఎనిమిదో తారీకు వరకు ఎనిమిది రోజులు తెలంగాణ రాష్ట్ర న్యాయ అధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆదేశాల మేరకు ఒక వారం రోజులు పాటు న్యాయ సేవ అవగాహన సదస్సుల కార్యక్రమాలు చేయాలని పారాలీగల్ వాలంటీర్స్ కు ఆదేశాలు ఇచ్చారు అందులో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీ ్మనగరం గ్రామం వద్ద మండల పారా లీగల్ వాలంటీర్ పిలక వెంకటరమణారెడ్డి ""ఆడపిల్లల సంరక్షణ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధము. సమాజంలో లింగ సమానత్వం పై" చర్చ అవసరం అనే అంశంపై మహిళలకు సోమవారం అవగాహన కల్పించారు ఆడపిల్లల సంరక్షణ కోసం గర్భస్తలింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా పూర్తిగా



నిషేధించబడ్డాయి అని పిసి పి ఎన్డిటి చట్టం 1994 ప్రకారంగా కడుపులో బిడ్డ ఆడ బిడ్డ మగ బిడ్డ తెలుసుకోవడం నేరమని ఇటువంటి పరీక్షలు చేయించుకోకూడదని లింగ నిర్ధారణ నిష్పత్తి పడిపోయి బ్రూణ హత్యలు జరుగుతున్నాయని ఆడపిల్లలపై వివక్షను నిర్మూలించాలని మహిళలకు అవగాహన కల్పించారు లక్ష్మీ ్మనగరం గ్రామంలో మహిళలకు న్యాయ సేవ చట్టంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ ్మనగరం గ్రామానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరను జయప్రదం చేయండి

**– ఆలయ పూజారి మడకం దేవ**

**చర్ల, మార్చి 2, (ప్రభాతవార్త):** చర్ల మండల పరిధిలోని లక్షి ్మ కాలనీ గ్రామపంచాయతీలో జాంబవంతుని గుట్టల పై వెలసిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆలయ పూజారి మడకం దేవ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.8 వ తేదీన ఇంటి ఇలవేల్పు మండే మెలుగుట తో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ప్రారంభమవుతుందన్నారు. 9న సుంకు పోయుట పదవ తేదీన బోనాలు మరియు ఆదివాసీ పూజారులచే పట్నం వేయుట.11న మేల తాళాలతో డోలు సన్నాయిలతో ఆదివాసి సాంప్రదాయ నృత్యాలతో రంగ రంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున యావమ్మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**– రావులోజు ఫౌండేషన్ వితరణ**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం నర్సాపురం



గ్రామంలోని సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష ్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రావులోజు సత్యనారాయణ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని శాంతి జూనియర్ కాలేజ్ సహకారంతో రావులోజు మోహన చారి వారి మిత్రుల సహకారంతో పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు పరీక్ష పాడ్, పెన్నులు,జామెంట్రీ బాక్స్ లు స్కేలు, పెన్సిల్లు ఉచితముగా అందించారు ఈ సందర్భంగా రావులోజు మోహనాచారి మాట్లాడుతూ ఈ పాఠశాలలోనే చదువుకున్న తను 10వ తరగతి విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి రావులోజు సత్యనారాయణ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సాపురం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఎగ్జాం ప్యాడ్లు మరియు పెన్నులు అందజేస్తున్నట్లు తెలిపారు విద్యార్థులు ఈ సామాగ్రిని ఉపయోగించుకొని పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షి ంచారు అనంతరం పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు సోయం కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం వల్ల దాతలు అందజేసిన విరాళానికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సహజన సిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు జరుపుకోవాలి

**– ఎస్ఐ మేడా ప్రసాద్**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** హోళీ పండుగ సందర్భంగా బూర్గంపహాడ్ మండల ప్రజలందరికీ ఎస్ఐ మేడా ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. హోళీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన రసాయనికి రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని తెలిపారు. రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని, చిన్న పిల్లలను ఆటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

# దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

## - గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మార్చి 2 ప్రభాతవార్త:**



ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనలతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి, తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిరక్ష ్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణి లో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. భద్రాచలానికి చెందిన శేషగిరిరావు తనకు గతంలో 57 శాతంగా జారీ చేసిన సదరం సర్టిఫికెట్‌ను ప్రస్తుతం 2 తగ్గించారని, మళ్లీ 57 శాతం ప్రకారంగా సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ వినతి సమర్పించారు. దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి.ఆర్.డీ.ఏ) అధికారులకు ఎండార్స్ చేశారు. అశ్వారావుపేట మండలానికి చెందిన ఊకే అరుణకుమారి తన తల్లి కె. ఆదిలక్షి ్మ (లేట్), భర్త నాగేశ్వరరావు (లేట్) వారసురాలిగా 2 కుంటల పోడు వ్యవసాయ భూమికి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై తనకు మెమో జారీ అయి రైతుబంధు ప్రయోజనం కూడా లభించిందని, అయితే స్థానిక బ్యాంకు క్రాప్ లోన్ మంజూరుకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాదారు పాస్ పుస్తకం అవసరమని తెలియజేసిందని పేర్కొన్నారు. దీనిపై తగు పరిశీలన చేసి క్రాప్ లోన్ మంజూరు చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి కలెక్టర్ ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం హమాలి కాలనీకి చెందిన మూడ్ శ్రీనివాస్ తాను పుట్టుకతోనే 89 అంగవైకల్యంతో బాధపడుతున్నానని, తన భార్య ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదని, కుటుంబ పోషణ కష్టసాధ్యంగా మారిందని, జీవనోపాధి అవకాశాన్ని కల్పించగలరని కోరారు. దీనిపై తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు. చర్ల మండలానికి చెందిన తడికల నాగరాజు తన కుమార్తె వివాహానికి కళ్యాణ లక్షి ్మ పథకం కింద దరఖాస్తు చేసుకోగా తిరస్కరించబడిందని, పునఃపరిశీలించి మంజూరు చేయాలని కోరుతూ వినతి సమర్పించారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు. భద్రాచలం జగదీష్ కాలనీకి చెందిన పుప్పాల రమేష్ తాను నిరుపేద దివ్యాంగుడినని, ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశానని, స్వయం ఉపాధి కోసం దివ్యాంగుల స్కూటీ మంజూరు చేయాలని వినతి సమర్పించారు. దీనిపై తగు చర్యల నిమిత్తం దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ వ్యవస్థ రక్షణకు లైట్నింగ్ అరెస్టర్లు ఏర్పాటు

## - కొత్తగూడెం ఎస్ఈ మహేందర్

**కొత్తగూడెం, మార్చి 2 ప్రభాతవార్త:**

వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మెరుపు, పిడుగుల కారణంగా విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మరియు సబ్‌స్టేషన్లకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహెందర్ తెలిపారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను రక్షి ంచేందుకు కీలక ప్రాంతాల్లో లైట్నింగ్ అరెస్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 195 లైట్నింగ్ అరెస్టర్లు పెట్టామని చెప్పారు. లైట్నింగ్ అరెస్టర్ అనేది మెరుపు పిడుగు వల్ల ఉత్పన్నమయ్యే అధిక వోల్టేజ్‌ను భూమిలోకి సురక్షి తంగా మళ్లించే రక్షణ పరికరం అని వివరించారు. దీని ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, స్విచ్‌గేయర్ పరికరాలు, ఇతర విద్యుత్ యంత్రాంగం సురక్షి తంగా ఉండి, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గుతాయి పేర్కొన్నారు. మెరుపు కారణంగా కలిగే బ్రేక్‌డౌన్లు తగ్గే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. వినియోగదారులు కూడా వర్షాకాలంలో ఇంటి విద్యుత్ పరికరాలకు సర్జ్ ప్రొటెక్టర్లు వినియోగించడం, మెరుపు సమయంలో అనవసరంగా విద్యుత్ పరికరాలను తాకకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు.

# కొత్తగూడెం ఏరియాలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి...

## - నివాళులర్పించిన ఏరియా జీఎం షాలేం రాజు...

**రుద్రంపూర్, మార్చి 2 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము లో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడకను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ఉన్నత విలువలకు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు నిలుస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు స్పీకర్ గా వ్యవహరించి అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులతో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి అని కొనియాడారు. దుద్దిళ్ల శ్రీపాద రావు ఇప్పుడు ఉన్న మంథని శాసనసభ్యులు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రి అని, మార్చ్ 02,1935వ సంవత్సరంలో దువ్వాడ గ్రామం, కాటారం మండలం, జయశంకర్ జిల్లాలో జన్మించారని, రాజకీయాల్లో ఉన్నత విలువలకు పట్టం కట్టిన తెలంగాణ ప్రాంత నేతగా ఆయన ప్రజల మనసుల్లో చిరకాలం గుర్తుండిపోతారని, తన రాజకీయ జీవితం మొత్తం ప్రజలకు అంకితం చేసి, ప్రజాసేవకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారని, ప్రతిపక్షాలు కూడా ఆమోదించి ప్రశంసించిన స్పీకర్ గా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.వి నరసింహారావు, ఏజిఎం ( ఫైనాన్స్) ఈ.భీభాత్స, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, జిఎం కార్యాలయంలోని వివిధ విభాగాధిపతులు, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేసిన జీఎం

**రుద్రంపూర్, మార్చి 2 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులకు మార్చి 1వ తేదీ నాటికి అర్హత కలిగిన వారికి కేడర్ స్కీమ్/ టైం రేటెడ్ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం 21 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు. వారిని సోమవారం జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మార్చి/ సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్లు అందజేస్తామని అందులో భాగంగా సోమవారం అర్హత కలిగిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందిస్తున్నమని, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధుల యందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, వారికి కేటాయించిన విధులను రక్షణతో చేసి కంపెనీ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈరోజు ఉత్తర్వులు అందుకునే ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎజిఎం(ఫైనాన్స్) ఈ. భీభాత్స, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు మరియు ఇతర విభాగాల అధిపతులు, ఆఫీస్ సిబ్బంది, ఉత్తర్వులు తీసుకొనుటకు వచ్చిన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.




# ప్రజా సేవలో అంకుబాబు ముద్ర అభినందనీయం

## - కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**లక్షీ ్మదేవిపల్లి, మర్చి 2 ప్రభాతవార్త:**



ఎంపీడీవోగా ప్రజా సేవలో అంకుబాబు అభినందనీయుడని, ప్రభుత్వ శాఖల అధికారులు తన పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలే శాశ్వతంగా గుర్తుండిపోతాయని గుర్తించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్షీ ్మదేవిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సుదీర్ఘకాలం పనిచేసిన అంకుబాబు పదవీ విరమణ మహోత్సవం చాతకొండ రోడ్డులోని ఓం సాయి ఫంక్షన్ హాల్ లో సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ముఖ్య అతిథులుగా హాజరై అంకుబాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారిగా అంకుబాబు సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజల మనసు గెలుచుకున్న అధికారిగా ఆయన సేవా నిరతిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నిబద్ధతతో పనిచేసే అధికారుల వల్లనే ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరుతాయని, అంకుబాబు తన పదవీ కాలంలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేశారని ప్రశంసించారు. సుదీర్ఘ సర్వీసు పూర్తి చేసుకున్న ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షి ంచారు.

# కలెక్టర్ అంకిత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కూనంనేని

## - ప్రజా సమస్యల పరిష్కారంలో సహకరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

**కొత్తగూడెం, మార్చి 2 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అంకిత్ ను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కూనంనేనితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ లు కలెక్టర్‌కు పూలబొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో ప్రధానంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కొత్తగూడెంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని వారు ఆకాంక్షి ంచారు. పాలనలో, సమస్యల పరిస్కారం మరింత వేగం పెరుగుతుందని కూనంనేని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ భౌగోళిక పరిస్థితులు, పారిశ్రామిక ప్రాముఖ్యతను కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే, ప్రజా సమస్యలపై ఎల్లవేళలా స్పందించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## ముదిగొండ గ్రామాభివృద్ధికి లక్ష రూపాయల విరాళం

### - నాగభూషణం దాతృత్వాన్ని ఘనంగా సత్కరించిన ముదిగొండ గ్రామస్తులు

**ముదిగొండ ప్రభాతవార్త:**
ముదిగొండ గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికంగా తోడ్పాటుగా గ్రామానికి చెందిన వేగినాటి మంగయ్య కుమారుడు వేగినాటి నాగభూషణం రూ.1 లక్షలను విరాళంగా అందజేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజల సమక్షంలో ఈ మొత్తాన్ని సర్పంచ్ ఉపేందర్‌కు అందించారు.గ్రామాభివృద్ధి పనులు మరింత పురోగమించాలని ఆకాంక్షి స్తూ ఈ సహాయం అందజేస్తున్నట్లు నాగభూషణం తెలిపారు. గ్రామానికి ఉపయోగపడే కార్యక్రమాలకు ఈ నిధులు




వినియోగించబడతాయని సర్పంచ్ ఉపేందర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాగభూషణం దాతృత్వాన్ని అభినందిస్తూ సర్పంచ్ ఉపేందర్ గ్రామ ప్రజల సమక్షంలో ఆయనకు శాలువాతో సత్కారం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ముందుకు వచ్చిన నాగభూషణాన్ని ముదిగొండ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

### - అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదు : సీఐ మురళి

**ప్రభాతవార్త ముదిగొండ:** అంతర్రాష్ట్ర సరిహద్దుల నుంచి అక్రమంగా ఇసుక తరలింపుపై ముదిగొండ పోలీసులు ఉక్కుపాదం మోపారు. సోమవారం ఉదయం సుమారు 7.00 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ లోకి అక్రమంగా ప్రవేశించి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పెట్రోలింగ్ లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ సాంబశివరావు న్యూ లక్ష్మీ ్మపురం వద్ద గుర్తించి సీజ్ చేశారు.ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని, ముదిగొండ సీఐ మురళి ఆదేశాల మేరకు సంబంధిత నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో జింకల నాగరాజు (ముదిగొండ), గార్ల నాగేశ్వరరావు (చింతకాని), ఆముదాల రామకృష్ణ (చింతకాని), ఇనుకుళ్ళ తిరుపతి రెడ్డి (చింతకాని), తమ్మిశెట్టి ఉపేందర్ (చింతకాని)లను నిందితులుగా గుర్తించినట్లు వెల్లడించారు.అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచేది లేదని, అంతర్రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే వాహనాలపై కఠిన నిఘా కొనసాగుతుందని సీఐ మురళి హెచ్చరించారు. అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## ప్రమాదాల నివారణకు వెంటనే చర్యలు తీసుకోండి

### - ప్రజాపాలనలో సిపిఎం గ్రామ శాఖ దరఖాస్తు

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రం మైన బోనకల్ లోని సినిమా



హాల్ సెంటర్లో నిత్యం వాహనాల రద్దీ, వ్యాపారం కూడలి కావడం వలన, మూడు రోడ్లు ఒకే చోట కలిసే జంక్షన్ అవుటవలన ఇక్కడ నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి అనేకమంది గాయాల పాలవుతున్నారని, ఈ చౌరస్తాలో ఇప్పటివరకు వాహన ప్రమాదాల వలన ఇద్దరు మరణించారని కావున వెంటనే సంబంధిత అధికారులు మరో ప్రమాదం జరగకముందే ప్రమాదాల నివారణకు రింగ్ ఏర్పాటు చేయటగానీ, డివైడర్ ఏర్పాటు చేయటం గాని లేదంటే స్పీడ్ బేకర్ ఏర్పాటు చేయాలని సిపిఎం బోనకల్, రావినూతల గ్రామ శాఖల ఆధ్వర్యంలో సోమవారం బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జరుగుతున్న ప్రజాపాలనలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ప్రజా పాలనలో దరఖాస్తు అందజేసిన వారిలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు పంతు, మండల కమిటీ సభ్యులు దొండపాటి సత్యనారాయణ, బోనకల్ 11వ వార్డు నెంబర్ ఉప్పర శ్రీను, రావి నూతల 7వ వార్డు నెంబర్ ఎరగాని నాగరాజు, పార్టీ నాయకులు గద్దె రామారావు, గడ్డికొప్పుల పుల్లయ్య తదితరులు ఉన్నారు.

## లాఠీ చార్జ్ అంటూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదు

### - ఖమ్మం వన్ టౌన్ సిఐ కరుణాకర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూ నిర్వాసితులపై పోలీసు లాఠీచార్జ్ అంటూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదని ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. ఎటువంటి సంబంధంలేని కొంతమంది వ్యక్తులు అంబేద్కర్ భవన్ ఆవరణంలో వున్న బాధితులను నిరాహార దీక్ష పేరుతో రెచ్చగొట్టి రోడ్లపై బైఠాయించే క్రమంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అక్కడే విధి నిర్వహణలో వున్న రోప్ పార్టీ పోలీస్ సిబ్బంది అడ్డుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు. సున్నితమైన అంశాన్ని సంచలనాత్మకం కోసం తప్పుడు వార్తను ప్రసారం చేయడం, ప్రచురించడం, ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు. న్యూస్ కవరేజ్ కోసం ఇక్కడే ఉన్న మీడియా మిత్రులకు కనిపించని లాఠీచార్జి ఘటనను సోషల్ మీడియా, కొన్ని పత్రికల్లో రావడం సమంజసం కాదని అన్నారు.

## హోలీ పండుగ సందర్భంగా మద్యం దుకాణాలు బంద్: పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**
హోలీ పండుగ సందర్భంగా మంగళవారం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మద్యం దుకాణాలు (వైన్ షాపులు)బార్లను, కల్లు దుకాణాలు మూసివేయాలని కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆంక్షలు ఉదయం 6 గంటల నుండి మర్చి 4 ఉదయం 6 గంటల వరకు వర్తిస్తాయని తెలిపారు.అవాంఛనీయ ఘటనలు బహిరంగ ప్రదేశాల్లో గొడవలు జరగకుండా నిరోధించడానికి ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.హోలీని ప్రశాంతంగా ఇతరులకు ఇబ్బంది కలగకుండా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఉద్యోగ విరమణ పొందిన వారువి. చంద్రశేఖర రావు (ఎస్సై )యం. రామ్ లింగారెడ్డి (ఎస్సై )జీ. డానియల్ ప్రభుదాస్ (ఎస్సై )ఈ కార్యక్రమంలో



ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

## నూతన ఆరోగ్య పథకం ఈహెచ్ ఎస్విధి విధానాలు వెంటనే విడుదల చేయాలి

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:** పెన్షనర్లు ,ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ విధివిధానాల ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య ,టి వేణు ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. సోమవారం పెన్షనర్స్ భవన్లో జరిగిన ఖమ్మం నగర శాఖల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా ఖమ్మం జిల్లా నుండి ఎన్నికైన దుబ్బాకుల శ్రీనివాసరావు అభినందన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ నూతన ఆరోగ్య పథకంలో భాగంగా వైద్య చికిత్స నిబంధనల అమలు జీవోలను విడుదల చేయాలని అదే విధంగా పెన్షనర్ల పెండింగ్ బకాయిల కోసం ప్రతినెలా ప్రభుత్వం విడుదల చేస్తున్న 700 కోట్లు ఏమాత్రం సరిపోనందున ప్రతినెల 1500 కోట్లు విడుదల చేసి పెన్షనర్ల దీర్ఘకాలిక బకాయిల చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెలలో అసెంబ్లీ సమావేశాలు జరగనున్నందున పెన్షనర్ల ఆందోళనకు తావు లేకుండా సమస్యలు




పరిష్కరించాలని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ ,ఖమ్మం నగర నాలుగు శాఖల బాధ్యులు కలిసి దుబాకుల వెంకటేశ్వర్లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ నాయకులు ఆర్ వెంకటనారాయణ ఎస్ పూర్ణచందర్రావు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి టి జనార్దన్ కాజా మొయినుద్దీన్ ఉపేందర్ రావ్ జానయ్య తో పాటు ఖమ్మం నగర శాఖల నాయకులు పి బసవరావు యు వెంకటేశ్వర్లు సిహెచ్ బాబు ఆదినారాయణ నాగేశ్వరరావు రాధాకృష్ణ రమేష్ రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక భరోసాగా భక్త రామదాసు స్వచ్ఛంద సేవా సమితి

### - కరోనా సమయంలో మరణించిన రాంబాబు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

**ముదిగొండ ప్రభాతవార్త :** వల్లభి గ్రామానికి చెందిన ఫోనపు రాంబాబు కరోనా సమయంలో మరణించడంతో ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. రాంబాబు కుటుంబంలో నలుగురు చిన్న పిల్లలు ఉండటంతో ఆయన భార్య మల్లేశ్వరికి అప్పటి నుంచి ప్రతి సంవత్సరం అందజేస్తున్నట్లుగానే ఈ సంవత్సరం కూడా రూ.10 వేల నగదు ఆర్థిక సహాయాన్ని భక్త రామదాసు స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు పోట్ల వెంకట ప్రసాద్ అందజేశారు.పేద కుటుంబానికి అండగా నిలవడం సమితి బాధ్యతగా భావిస్తున్నామని ఈ సందర్భంగా వెంకట ప్రసాద్ తెలిపారు.భవిష్యత్తులోనూ కుటుంబానికి తగిన సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు బిచ్చలా ధనమూర్తి, ఏనుగుల బాబురావు, కొడారు పూర్ణచంద్రరావు, ఏనుగుల రమేష్, ఏనుగుల వెంకటేశ్వర్లు, మన్నెం గోపాలరావు, అల్లిక గోపాలరావు, ఎంట్రాతి గోపాలరావు, ఎడపల్లి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు సమితి సేవలను అభినందించారు.



# అట్టహాసంగా "వార్త" క్రికెట్ పోటీలు...

- మూడు రోజులుగా ప్రకాశం స్టేడియంలో క్రీడాకారుల సందడి...
- తమ బ్యాటింగ్, బౌలింగ్‌తో మెస్మరైజ్ చేస్తున్న క్రీడాకారులు...
- ప్రారంభించిన సింగరేణి జీఎం పర్సనల్ కిరణ్ కుమార్



పోటీలను వీక్షిస్తున్న సింగరేణి జీఎం పర్సనల్ కిరణ్ కుమార్



క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న జీఎం పర్సనల్



మాట్లాడుతున్న జీఎం పర్సనల్

**కొత్తగూడెం, మార్చి 2 ప్రభాతవార్త:** వార్తా దినపత్రిక 30వ వార్షికోత్సవం సందర్భంగా వార్త రీజినల్ మేనేజర్ జాగు వెంకట రత్నం ఆధ్వర్యంలో వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ అధ్యక్షతన శనివారం నుంచి వార్త మెగా (వీఐపీ) క్రికెట్ పోటీలు అట్టహాసంగా జరుగుతున్నాయి. స్థానిక కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మూడో రోజు క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా విచ్చేసిన సింగరేణి జీఎం పర్సనల్ కిరణ్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. తొలి బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఆటలు, క్రీడల వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, వినోదం, ఆనందం పెంపొందుతాయని అన్నారు. ఆటలు అనేవి దేశాన్ని ఒకటిగా చేసి, అలాగే ప్రజల్లో సోదరభావం పెంపొందిస్తుందని, క్రీడలు అందరినీ ఒకటిగా కలిపి ఉంచడంలో సహాయ పడతాయని అన్నారు. వార్తా పత్రికల నిజాలను నిర్భయంగా బయట పెట్టడంలో తన పాత్ర ఎంతో పోషిస్తోందని, ఎక్కడ అన్యాయం జరిగి నా ప్రజల పక్షాన ఉండి పోరాడుతోందని, తన వార్తల ద్వారా అధికారులకు కానరాని సమస్యలను సైతం వెలుగులోకి తీసుకొస్తుందని అన్నారు. కేవలం వార్తలకే పరిమితం కాకుండా అప్పుడప్పుడు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పత్రికా రంగంలో పనిచేస్తున్న వారితో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ ఒకే వేదికపై కలుసుకొని క్రికెట్ పోటీలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. సింగరేణి సంస్థ తరపున ప్రకాశం స్టేడియం గ్రౌండ్ను మరింత అభివృద్ధి చేస్తున్నామని, సంస్థ క్రీడలకు పెద్దపీట వేసిందని అన్నారు. అందులో భాగంగానే ప్రకాశం స్టేడియం రూపురేఖలను మారుస్తున్నామని అన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మౌలిక వసతులను కల్పిస్తున్నామని అన్నారు. జీఎం తో పాటు సింగరేణి స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి పాస్నెట్ పాల్గొన్నారు.

## - మూడో రోజు జరిగిన మ్యాచ్‌లు

మూడోరోజు ఎలక్ట్రానిక్ మీడియా, పవర్ రేంజర్స్ టీమ్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్లోని క్రీడా కారులను కరచాలనంతో పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. 15 ఓవర్లకు గాను ఎలక్ట్రానిక్ మీడియా జట్టు 106 పరుగులు చేయగా... తర్వాత బ్యాటింగ్ చేపట్టిన పవర్ రేంజర్స్ జట్టు 2 వికెట్ల నష్టానికి 110 పరుగులు సాధించి గెలిచింది. రెండో మ్యాచ్ లో టీచర్స్ వర్సెస్ పవర్ రేంజర్స్ జట్లు తలపడ్డాయి. మొత్తం 15 ఓవర్లకు 3 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేయగా.. తరవాత బ్యాటింగ్ చేసిన టీచర్స్ జట్టు 5 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేసింది. పవర్ రేంజర్స్ జట్టు విజేతగా నిలిచింది.

# ఫైనల్స్‌కి హాజరు కావాలని కలెక్టర్‌కి ఆహ్వానం...

**కొత్తగూడెం, మార్చి 2 ప్రభాతవార్త:** వార్త దినపత్రిక 30వ వార్షికోత్సవం సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక ప్రకాశం స్టేడియం లో జరుగుతున్నాయి. గురువారం ఫైనల్స్ పోటీలు జరగనున్నాయి. ఈ వేడుకలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అంకిత్‌కి వార్త దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆహ్వానం పలికారు.



కలెక్టర్‌కి ఆహ్వానపత్రం అందజేసిన వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్

# ఉపవాసంలో ఉన్నా.. ఊపిరి బిగబట్టి మంటల్లోకి దూసుకెళ్లిన యువకులు....

- సింగరేణి క్వార్టర్లలో పెను ప్రమాదం తప్పించిన మానవత్వం





**రుద్రంపూర్, మార్చి 2 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని, గోపి ఏరియాలో సోమవారం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. అయితే రంజాన్ మాసంలో ఉపవాసంలో ఉన్న యువకుల సాహసంతో పెను ప్రమాదం తప్పింది. గోపి ఏరియాలోని క్వార్టర్ నం. డీ285లో నివసిస్తున్న గుత్తుల దుర్గాప్రసాద్ కుటుంబం పూజ గదిలో దీపాలు వెలిగించి బయటకు వెళ్లింది. కొద్ది సేపటికే పూజగదిలో మంటలు చెలరేగి ఇంటి ఇతర గదులకు వ్యాపించాయి. ఒక్కసారిగా ప్రాంతమంతా దట్టమైన పొగతో కమ్ముకుని, చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. మంటలు వంటగదిలోని గ్యాస్ సిలిండర్ వైపు చేరుతున్నాయని గమనించిన యువకులు అజార్, జాఫర్ ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా ఇంట్లోకి దూసుకెళ్లారు. రంజాన్ ఉపవాసంలో ఉండి, రోజంతా ఆహారం తీసుకోకపోయినా.. మండుతున్న వేడి, కళ్లను మండించే పొగను తట్టుకుని సిలిండర్‌ను బయటకు తీసుకువచ్చారు. ఆ సమయంలో ఒక్క చిన్న నిరక్ష్యం జరిగినా పెద్ద విషాదం తప్పేది కాదని స్థానికులు చెబుతున్నారు.ఇంటి పైకప్పు రేకులను పగలగొట్టి, పైపులైన్ ద్వారా నీటిని చల్లుతూ మంటలను అదుపులోకి తెచ్చారు. వారి ధైర్యసాహసం వల్ల అగ్నిప్రమాదం మరింత విస్తరించకుండా ఆగిపోయింది. ఈ ఘటనలో ఇంటి సామాగ్రి, మంచాలు, ఫ్రిజ్ తదితర గృహోపకరణాలు కాలిపోయినా ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించింది. రంజాన్ మాసంలో ఉపవాసంలో ఉన్నప్పటికీ "మనిషి ప్రాణమే ముందుగా" అన్న భావనతో ప్రాణాలను పణంగా పెట్టి ముందుకొచ్చిన ఈ యువకులను స్థానికులు అభినందిస్తున్నారు. మతం, కాలం, పరిస్థితి ఏమిటన్నది పక్కనపెట్టి మానవత్వం గెలిచిందని ప్రశంసిస్తున్నారు. ఈ ఘటన రుద్రంపూర్ ప్రాంతంలో యువతలో ఉన్న సేవాభావానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి...

- వార్త క్రికెట్ పోటీలను ప్రారంభించిన వన్ టౌన్ సీఐ కరుణాకర్



**కొత్తగూడెం, మార్చి 2 ప్రభాతవార్త:** వార్తా దినపత్రిక ఆదరణ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని కొత్తగూడెం సీఐ కరుణాకర్ అన్నారు. సోమవారం ప్రకాశం స్టేడియం లో జరిగిన ఎలక్ట్రానిక్స్ మీడియా 11 వర్సెస్ పవర్ రేంజర్స్ 11 జట్ల పోటీలను ప్రారంభించారు. ప్రతి ఒక్కరు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దారుణ్యాన్ని కలిగిస్తాయని అన్నారు ఎంత బిజీగా ఉన్నా ప్రతిరోజు క్రీడలకు కొంత సమయం కేటాయించాలని వ్యాయామం చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని అన్నారు ప్రతిరోజు చేయడం వల్ల అనేక రుగ్మతలు దూరం అవుతాయని చెప్పారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ క్రీడా పోటీలను ఏర్పాటు చేసిన వార్త యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సీనియర్ విలేకరులు కల్లోజి శ్రీనివాస్, వెలుగు రాజేందర్, టీవీ5 ఈశ్వర్, లక్ష్మణ్, సాక్షి గోవింద్, ఈనాడు సతీష్, ఏబిఎన్ రాజేష్, తెలుగు వెలుగు పూర్ణ, హరి, భాస్కర్, రామారావు, చిరు, శివరాం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వన్ టౌన్ సిఐ కరుణాకర్

# నవభారత్ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం...

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- కొత్వాల దంపతులను సన్మానించిన నవభారత్ విశ్రాంత ఉద్యోగులు

**పాల్వంచ టౌన్, మార్చి 2 ప్రభాతవార్త:** పదవి విరమణ పొందిన పాల్వంచ నవభారత్ కర్మాగారం విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన కొత్వాల సతీమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ని నవభారత్ విశ్రాంత కార్మికులు ఘనంగా సన్మానించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో కొత్వాల దంపతులను శాలువా, బొకే, స్వీట్లుతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... విశ్రాంత ఉద్యోగులకు మౌలిక సదుపాయాల్లో ఏ సమస్య వచ్చిన పరిష్కారానికై కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగా చారి, చెరుకూరి శేఖర్, అప్పారావు, సమ్మయ్య, రాజయ్య, బాచి, ఖాజామియా, ఖాజా మొయినుద్దీన్, బాబూ రావు, ప్రభాకర్, దీ కృష్ణారావు, చిన్న పండు, వనమా సత్యనారాయణ (చిన బాబు), తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ కిడ్జ్‌లో హోలీ సంబురాలు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 2 ప్రభాతవార్త:**

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో జరిగాయి. పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఒకరికొకరు సాంప్రదాయ రంగులు పూసుకొని రంగుల పండుగ ను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి మన భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలలో రంగుల కేలి హోలీ పర్వదినానికి ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు. ఈ హోలీ సంబరాల లో రసాయనిక రంగులను వాడడం ఆరోగ్యానికి హానికరమని, అందుకే సాంప్రదాయ సహజ రంగులను హోలీ వేడుకలలో ఉపయోగించాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## త్రివేణిలో ఫన్ ఫెస్ట్ కార్యక్రమం

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 2 ప్రభాతవార్త:**



స్థానిక త్రివేణి ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు హరిత గార్డెన్స్ లో ఫన్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జంగాల గోపికృష్ణ మాట్లాడుతూ..



విద్యార్థులు చదువుల్లోనే కాకుండా ఇలాంటి ఆటపాటల్లో కూడా ముందుండి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ నాగు బండి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు చదువే కాకుండా, ఆటపాటలు ఫిజికల్ యాక్టివిటీస్ కూడా చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, సి ఓ అడ్మిన్ అప్పారావు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై యస్.బి.ఐ.టి.లో సదస్సు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 2 ప్రభాతవార్త:**



విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని యస్.బి.ఐ.టి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సులో విద్యార్థులనుద్దేశించి కృష్ణ ప్రసంగిస్తూ ప్రపంచ గతిని మార్చగల సత్తా విద్యార్థుల తరగతి గది నుంచే మొదలవుతుందని అభిప్రాయపడ్డారు. నేటి తరం యువత అతి చిన్న విషయాలకే ఆత్మహత్యలకు ప్రేరేపితులు అవుతున్నారని, వ్యక్తిగత అలవాట్లలలో మార్పులు, క్రమశిక్షణ ద్వారా వీటిని అధిగమించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంపా నాగేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి, వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య ప్రిన్సిపల్ డాక్టర్ జి.రాజ్ కుమార్ , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, వివిధ విభాగపు అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ ఆసుపత్రులకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ తప్పనిసరి

– వైద్యశాఖ సిబ్బంది పనితీరు మెరుగుపడాలి

– ఇంటర్ పరీక్ష నేపథ్యంలో టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 144 16

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి దా. డి. రామారావు

**ఖమ్మం వైద్య విభాగం,మార్చి 2(ప్రభాతవార్త):**

జిల్లా లో వైద్యశాఖ సిబ్బంది పనితీరు మెరుగుపడాలని, ప్రవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇంటర్ పరీక్షలు నేపథ్యంలో టోల్ ఫ్రీ నెంబర్ 14416 ఏర్పాటు చేశామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. రామారావు అన్నారు. సోమవారం స్థానిక ఐ డి ఓ ఎస్ ప్రేరణ మందిరంలో వైద్య అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రైవేట్ హాస్పటల్స్ వాళ్ల క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న విధంగా ప్రభుత్వ పి.హెచ్.సి.లను, హాస్పటల్స్ ను కూడా తప్పక రిజిస్ట్రేషన్ చేయించాలని, జిల్లాలో ప్రభుత్వ హాస్పటల్లలో ఖి సి ఖి సెక్షన్ ( సిజెరియన్ ) లు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి, ఎందుకోసం ఖిసి ఖి సెక్షన్ (సిజెరియన్ ) ఆపరేషన్లు జరుగుతున్నాయో ప్రతి కేసును క్షుణ్ణంగా ఆడిట్ చేయాలనీ, నార్మల్ డెలివరీస్ ను ప్రోత్సహించాలని, ఈ నెల 4వ తేది నుండి మన జిల్లాలో హెచ్.పి.వి. ( హ్యూమన్ పాపిలోమా వైరస్ )వ్యాక్సిన్ ( 14 సంవత్సరాల వయసు కల్గిన బాలికలలో సర్వైకల్ క్యాన్సర్ నివారణ కొరకు ) ను ప్రారంభం చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, ఇందుకుగాను ప్రభుత్వం , వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని, జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు కాబట్టి, విద్యార్థులు పరీక్షలకు భయపడ్డా, ఒత్తిడికి లోనైనా, నిద్రలేమి, నిరాశ, మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు తలితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి ప్రభుత్వం, కమీషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఖి టెలీ మానస్ 14416ఖి



టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి డాక్టర్లు, నిపుణులచే పరిష్కారం ఖి పొందగలరని, జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ టార్గెట్ లక్ష్యాలను చేరుకోలేకపోతే, మన జిల్లా వల్ల రాష్ట్ర లక్ష్యాల శాతం కూడా తగ్గే అవకాశం వుంది కాబట్టి ప్రతి పి.హెచ్.సి.కి కేటాయించిన లక్ష్యాలను తప్పక పూర్తిచేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. చివరగా హెల్త్ సూపర్వైజర్ లంక కొండయ్య ప్లాస్టిక్ వస్తువులను నిషేదించాలని, చేతి సంచులను వాడాలానే ఉద్దేశ్యంతో తాను తీసుకు వచ్చిన ఖి చేతి సంచులను ఖి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఏ.న్.సి. ( గర్భిణీ స్త్రీల నమోదు వెంటనే చేయాలనీ, ఇమ్యూనైజేషన్ డ్యూ లేకుండా చూడాలని, ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సాహించాలని, ఎన్.సి.డి. మందులు ప్రతి నెల లబ్ధిదారులకు సరైన సమయంలో అందజేయాలనీ, సమయపాలన పాటించాలని, ఎండాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయాలనీ జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. చందు నాయక్ తెలిపారు.సమీక్షా సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. అరుణా దేవి, డెమో వి. సుబ్రహ్మణ్యం, ఎస్.ఓ. నవీన్ కుమార్, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, ప్రగతి, పి.హెచ్.సి.ల నుండి విచ్చేసిన సి.హెచ్.ఓ.లు, హెచ్.ఈ.ఓ.లు,పి.హెచ్.ఎన్.లు, హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

– గీతాంజలి కరస్పాండెంట్ అప్పారావు

– గీతాంజలిలో ఉత్సాహంగా కల్చరల్ డే వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 2 ప్రభాతవార్త:**



ఖమ్మం పట్టణంలోని శ్రీనివాసనగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలలో తరంగ్ పేరుతో "కల్చరల్‌డే"ను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ టి .వి అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ టి వి అప్పారావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ క్రమశిక్షణ, ఉత్తమ విలువలతో జీవించాలని, వీటితో విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు.ఈ "తరంగ్" కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు చక్కటి నృత్యాలతో అలరించారు. ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులు క్లాసికల్ డాన్సులతో, జానపద నృత్యాలతో . వెస్టన్ డాన్సులతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వెలుగుమట్ల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎమ్మార్పీఎస్ నేతల డిమాండ్

**ఖమ్మం మార్చి 2 ప్రభాతవార్త:**

ఖమ్మం వెలుగుమట్ల భూధాన్ భూముల బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఎంఆర్పిఎస్ నేతలు డిమాండ్ చేశారు. అంబేద్కర్ భవనంలో ఆశ్రమం పొందుతున్న బాధితులను ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నేతలు పరామర్శించారు. తెల్లవారుజామున బుల్డోజర్లతో నిరుపేదల గుడిసెలను కూల్చి వేయడం దుర్మార్గ చేరి అని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ ఎంఎస్పి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, నగర నాయకులు



ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, తూరుగంటి అంజయ్య మాదిగ, వంగూరి ఆనందరావు మాదిగ, కూరపాటి సునీల్ మాదిగ, కొలికపోగు పోగు వెంకటేశ్వరరావు మాదిగ, గాజుల నరసింహారావు మాదిగ, తూరుగంటి రాము, దుడ్డేలా సైదులు, తోళ్ళ సురేష్, మంద గోపాలరావు,తోళ్ళ వెంకన్న, కుక్కల శ్రీను, చిర్రా ఉపేందర్, ఉపేందర్ కొలిగ పోగు ప్రభు, బుట్టి నాగేశ్వరరావు సురేపల్లి వెంకటరత్నం, మేకల రాజు, ఉపేందర్, కిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదగాలి

**- మణుగూరులో రాధిక కాన్సెప్ట్ స్కూల్ వార్షికోత్సవంలో జి.తరుణ్ రెడ్డి (ఐఆర్ఎస్)**

**- క్రమశిక్షణతో కూడిన నైపుణ్యాలను అలవర్చుకోవాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 02:



మణుగూరు మండల కేంద్రం లోని రాజీవ్ గాంధీ నగర్ లో ఆదివారం రాత్రి రాధిక కాన్సెప్ట్ స్కూల్ వార్షికోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కమిషనర్ (సికింద్రాబాద్ జీఎస్టి కమిషనరేట్)గంగిరెడ్డి తరుణ్ రెడ్డి ( ఐఆర్ఎస్ ), పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదగాలని అదేవిధంగా జీవితంలో



ఉన్నత శిఖరాలు చేరాలంటే కావాల్సింది క్రమశిక్షణతో కూడుకున్నటువంటి నైపుణ్యాలు అని, అవన్నీ కేవలం విద్యాలయంలోనే దొరుకుతాయని, విద్యార్థులలు పాఠశాల దశ నుంచే అవన్నీ కూడా అలవర్చుకొని ఉన్నత శిఖరాలు చేరాలన్నారు. పినపాక నియోజకవర్గంలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో పాటు నైపుణ్యాలతో కూడుకున్నటువంటి విద్యను రాధిక కాన్సెప్ట్ స్కూల్ అందించడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంతంలో మరింతగా నాణ్యమైన విద్యను అందించడంలో ఎప్పుడు ముందంజలో ఉండాలని అన్నారు. ఎంతోమందికి విద్యను అందిస్తూ వారి ఎదుగుదలకు దిక్సూచిగా మారిన స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోమణుగూరు పట్టణ డిఎస్పి రవీందర్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి, సర్పంచ్ మాధవరావు, పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్ సిహెచ్ జై సింహా రెడ్డి , గంగిరెడ్డి సంపత్ రెడ్డి , నూకారపు రమేష్ , బద్దం శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం నరేష్ , ఇన్చార్జి మేడం ఉషా కీర్తి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పాయం

**- నీళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం**

పినపాక, ప్రభాతవార్త, మార్చి 02:



మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో దశాబ్దాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. స్థానిక ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఓవర్ హెడ్ నీళ్ల ట్యాంక్ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఇటీవల ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తాగునీటి సమస్యను వివరించారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో చర్చించి అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. డీఎంఎఫ్టీ నిధులతో 65 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 93 వేల లీటర్ల నిల్వ సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని తాగునీరు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటమన్నారు. నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రాంత ప్రజలకు ఈ ట్యాంక్ నిర్మాణం శాశ్వత పరిష్కారం అవుతుంది అన్నారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకు వర్తక సంఘం అధ్యక్షుడు గుండు సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. అదేవిదంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ వాగబోయిన చందర్ రావు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డికి వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీఓ కే. వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ బ్రహ్మదేవ్, మండల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రామనాథం, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు కొర్సా ఆనంద్, దాట్ల రాజేష్, పోలిశెట్టి హరీష్, అచ్చా నవీన్, నిట్ట వెంకటేశ్వర్లు, సతీష్ చారి, వర్తక సంఘం సభ్యులు లక్ష్మణా చారి, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్ రావు, కమలాకర్ వేణుగోపాల్ చారి, త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 02:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఆవరణంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జీఎం దుర్గం రామచందర్ ముఖ్య అతిధిగా హాజరై దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం బి. శ్రీనివాస చారి, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, డిజిఎం (కేసీహెచ్ పీ ) శ్రీ ఎం. మధన్ నాయక్, డిజిఎం(సివిల్) జి. శివ ప్రసాద్, ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్,



పర్యావరణ అధికారి జి. శ్రీనివాస్ , ఫీనాన్స్ మేనేజర్ శ్రీ రమేశ్ , ఎస్ఈ సుదర్శన్ రెడ్డి , డివైఎస్ఈ డి.వి.ఎస్.ఎన్ ప్రవీణ్, సీనియర్ పర్సనల్ అధికార్లు సింగు శ్రీనివాస్, వి రామేశ్వర రావు , సీనియర్ ఎస్టేట్స్ అధికారి కే.స్వప్న, ఇతర అధికారులు, జీఎం ఆఫీస్ సిబ్బంది. పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, మర్చి02:

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండలానికి చెందిన 14 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, డీటీ రామారావు , హౌసింగ్ ఏఈ సంతోష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, 14టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, కట్టు మల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్, విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు , గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, విప్పల సింగారం ఉపసర్పంచ్



గోరంట్ల కనకయ్య, సాంబాయిగూడెం సర్పంచ్ చీడెం ఉషారాణి, ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు , రామ్ రెడ్డి , గుండగాని నాగేశ్వరావు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, మర్చి 02:



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలను సమీక్షి ంచి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు.



ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను, ఇటీవల ప్రసవించిన తల్లులను కలిసి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకుని తాజాగా జన్మించిన శిశువును ఆశీర్వదించారు. అనంతరం వో పీ విభాగం, ల్యాబ్‌ను పరిశీలించి అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకుని పేషంట్ల సౌకర్యార్థం అదనంగా లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, కోర్స ఆనంద్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, గుట్ట మల్లారం ఉప సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు మరమ్మతులు:

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి02:

మొండికుంట గ్రామపంచాయతీ లోని స్మశాన వాటికకు ఈరోజు మరమ్మతులు చేపట్టడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఎటువంటి మరమ్మతులు చేయకపోవడం వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న సమస్యలను గుర్తించి గత వారం రోజుల క్రితమే నీటి పైప్ లైన్ మరమత్తు లు చేశారు. ఈరోజు స్మశాన వాటికలో మట్టిని తోలించి స్మశాన వాటిక చుట్టు చదును చేయించారు. సర్పంచ్ మర్రి. సంధ్య, ఉపసర్పంచ్ చలమల్ల శివకుమార్, కార్యదర్శి సంధ్య దగ్గర ఉండి పనులను పర్యవేక్షి ంచారు.



## వేడుకగా వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం..

**- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు, మార్చి 2, ప్రభాతవార్త:





మండలంలోని నాయకులగూడెం, కొమరారం గ్రామాలలో సోమవారం జరిగిన శ్రీశ్రీశ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాలస్వామి, శ్రీ రుక్మిణి సత్యభామ శ్రీ క్రృష్ణభగవానుని స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, కొమ్ముగూడెం సర్పంచ్ తాటి యశోద రాంబాబు, నాయకులు కున్సోత్ రాము, కిన్నెర నర్సయ్య, దండుగుల శివ, తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే పురపాలక పాలన

**- ఇల్లందు పట్టణ అభివృద్ధికి నిరంతర కృషి**

**- 16వ వార్డులో చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ పర్యటన**

ఇల్లందు, మార్చి 2,ప్రభాతవార్త:





మున్సిపల్ పరిధిలోని వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా పాలకవర్గం అడుగులు వేస్తోంది. సోమవారం పట్టణంలోని 16వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ విస్తృతంగా పర్యటించారు. స్థానిక కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ వార్డులోని ప్రతి గల్లీని కలియతిరుగుతూ ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలపర్యటనలో భాగంగా చైర్‌పర్సన్ నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులో నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు, మరియు అంతర్గత రహదారుల దుస్థితిని గమనించారు. పారిశుద్ధ్య లోపాలు, తాగునీటి కొరతపై స్థానికులు విన్నవించగా, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పథంలో ఇల్లందుఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. "రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ఇల్లందు పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. వార్డుల వారీగా సమస్యలను గుర్తించి, నిధుల కేటాయింపు ద్వారా త్వరితగతిన పనులు పూర్తి చేస్తాం," అని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు జివి భద్రం, పెండెల హరికృష్ణ, లూయిస్ సుఖాంత మిత్ర, నామవరపు సంతోష్, మంచాల ఉదయ్, మేకల శ్యామ్ మాదిగ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తారపుకట్ట విద్యార్థుల ప్రతిభ

ఇల్లందు, మార్చి 2, ప్రభాతవార్త:



ఇల్లందు జిపిఎస్, జెబిఎస్ పాఠశాలలో జిహెచ్ఎస్, జెబిఎస్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి (ఎఫ్ఎల్ఎన్), లైబ్రరీ కథల పోటీలలో యంపిపిఎస్ ముత్తారపుకట్ట విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ ద్వితీయ బహుతుల సాధించిన విద్యార్థులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యం . రాజేంద్రప్రసాద్, పూర్వ కాంప్లెక్స్ హెచ్ యం కె. లలిత, ముత్తారపుకట్ట ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, అరెం రవి కుమార్, ఇతర ఉపాధ్యాయులు సోమవారం ముత్తరపుకట్ట విద్యార్థులను అభినందించారు. 1వ తరగతిలో చింత దర్శన్ మొదటి బహుమతి, 2వ తరగతిలో ఊకె నమశ్విత మొదటి బహుమతి, 3వ తరగతిలో చింత తనుశ్రీ మొదటి బహుమతి, 5వ తరగతిలో కల్తీ సుశాంత్ ద్వితీయ బహుమతి సాధించారు. కాంప్లెక్స్ స్థాయి లైబ్రరీ కథల పోటీలలో 1వ తరగతిలో కిన్నెర రిషి వర్ధన్ మొదటి బహుమతి, 2వ తరగతిలో ఈసం హిమా ద్వితీయ బహుమతి, 3వ తరగతిలో కల్తీ అక్షి త మొదటి బహుమతి, 4వ తరగతిలో మడుపు వివేక్ ద్వితీయ బహుమతి సాధించారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్ -బోడ బాలు నాయక్

టేకులపల్లి మార్చి 2 ప్రభాతవార్త :



టేకులపల్లి జిపిఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్ భోజనం నాణ్యత వారి విద్యాభ్యాసం హాజరు పాఠశాలలోని మౌలిక వసతులు పాఠశాలలో పరిశుభ్రత వంటశాల నిర్వహణపై ఆరా తీశారు మంచి భోజనం అందితే విద్యార్థులకు ఆయురారోగ్యాలతో చదువుల పట్ల దృష్టి సాధిస్తారని పేర్కొన్నారు. రాబోయే రోజులలో విద్యార్థులకు పాఠశాలలకు తన వంతుగా అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.

## మణుగూరు - ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

మణుగూరు, ప్రభాతవార్త మార్చి 02:



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సో వ ు వా ం ం మణుగూరు – ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు మరమ్మతు పనులు ్రపా ం ం బి ం చి మాట్లాడారు ప్రధాన రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో రూ.50 లక్షల వ్యయంతో మరమ్మతు పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు పిరినాకి నవీన్, కోర్స ఆనంద్, తమ్మిశెట్టి సాంబ పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## సిఈఆర్ క్లబ్‌లోని జిమ్‌ను పరిశీలించిన సీనియర్ పీఓ

ఇల్లందు అర్బన్ , మార్చి 02, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో గల జిమ్‌ను సోమవారం సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి అజయ్ సందర్శించారు. జిమ్‌లోని సదుపాయాలు, పరికరాల స్థితిగతులను పరిశీలించారు. అక్కడ ఉన్న ఉద్యోగులు, సభ్యులతో మాట్లాడి జిమ్‌లో వ్యాయామం చేసే విధానం, నిర్వహణ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిమ్‌ను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగుల శారీరక ఆరోగ్యం మెరుగుపడేందుకు జిమ్ సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

## భాగ్యనగర్ తండాలో సోలార్ వెలుగులు నింపండి

**- డైరెక్టర్‌కు యువ నాయకుడి విన్నపం**

ఇల్లందు అర్బన్, మార్చి 2, ప్రభాతవార్త:



సింగరేణి ప్రభావిత గ్రామమైన భాగ్యనగర్ తండాలో సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని యువ నాయకుడు గుగులోత్ హరు నాయక్ కోరారు. సోమవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ (ఈ యం) డి. సత్యనారాయణ రావు ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు. సోలార్ లైట్ల ఏర్పాటు చేయాలని తండాలో రాత్రి వేళల్లో చీకటి సమస్యను తొలగించేందుకు సింగరేణి సంస్థ ద్వారా సోలార్ లైట్లను మంజూరు చేయాలి కోరారు. అలాగే గ్రామంలో డ్రైనేజీ, తాగునీరు వంటి కనీస సౌకర్యాల మెరుగుదలకు సింగరేణి కార్పొరేట్ సామాజిక బాధ్యత ( సి ఎస్ ఆర్) కింద నిధులు కేటాయించాలని కోరారు. డైరెక్టర్ సానుకూల స్పందన:యువ నాయకుడి విన్నపంపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు. తండా సమస్యలను సావధానంగా విన్న ఆయన, సోలార్ లైట్ల ఏర్పాటుతో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటామని, నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు హరు నాయక్ తెలిపారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించిన డైరెక్టర్‌కు ఈ సందర్భంగా హరు నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి మార్చి 2 ప్రభాతవార్త :



టేకులపల్లి మండల కేంద్రంలోని హరిజనవాడలో కొండ్రు శ్రీలత నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఆదుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, హౌసింగ్ ఏఈ గణేష్, మండల కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, మంగీలాల్, సర్పంచ్ బోడాబాలునాయక్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 2 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలలో నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఏ



తరగతి చదువుతున్నారు, భవిష్యత్తులో ఏమవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారో తెలుసుకున్నారు. కొంతమందిని పాఠాలు చదివిస్తూ మరికొంత మందిని ప్రశ్నలు అడిగి వారి శక్తిని పరిశీలించారు. పిల్లలు ధైర్యంగా సమాధానాలు చెప్పడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో ఎమ్మెల్యే సతీమణి వరలక్ష్మి ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో కూడా ప్రత్యేకత ఏమాత్రం చూపకుండా సాధారణంగానే పాఠశాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ బోధన విధానం విద్యార్థుల హాజరు శాతం పాఠశాలలో వసతులు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎనఎసఎస్ క్యాంప్‌లో భాగంగా వైద్య శిబిరం

అశ్వారావుపేట రూరల్, మార్చి 2 (ప్రభాతవార్త):
వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం లో భాగంగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామస్తులు విచ్చేసి తమ ఆరోగ్య సమస్యలను గురించి గుమ్ముడివల్లి ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధులికచే పరీక్షలను చేయించి తమ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకునీ అలాగే వారికి కావలసిన మందులని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధులిక విద్యార్థులు, గ్రామస్తులతోనూ చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులు గ్రామంలో మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులు పత్తి విత్తనాల నుంచి పాలను తీసే విధానాన్ని దాని వలన లాభాలను రైతులకి ప్రదర్శన చేసి చూపించడం జరిగింది. అలాగే అనంతరం విద్యార్థులు నాటకా, నృత్య ప్రదర్శన చేసి గ్రామస్తుల మన్నన పొందారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కళాశాల అసోసియేషన్ డాక్టర్ జె హేమంత కుమార్ ఆధ్వర్యంలో ఎనఎసఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రవంతి, రూస్సీ, రాణి, శ్రీజన్‌లు నిర్వహించారు.

## పట్వారిగూడెం పాఠశాలలో ఎఫఎలఎన బాలమేళ

దమ్మపేట, మార్చి 2 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని పట్వారిగూడెం హైస్కూల్‌లో సోమవారం ఎఫఎలఎన్ బాలమేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 1 నుండి 5 తరగతుల విద్యార్థులకు గ్రంథాలయ అభ్యసన పండుగ, సామర్థ్య ఆధారిత పరీక్ష తెలుగు, ఇంగ్లీష్, గణితంలలో వ్రాత పరీక్షలు జరిపారు. అదే విధంగా గ్రంథాలయంలోనే ఏదైనా ఒక కథను ఎంచుకొని దానిని విద్యార్థులు చక్కటి హావభావాలతో చెప్పించారు. ప్రతీ తరగతి నుండి ఒకరు చొప్పున కాంప్లెక్స్ లెవల్ మేళాలో 10 మందిని ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, సర్పంచ్ కూరం అర్జునరావు, ఎపిపిసి చైర్మన్ కోటేశ్వరి, కాంప్లెక్స్ లెవల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలోని అన్ని ఇటుక బట్టీలు సీజ్

### నేటినుంచి ఇటుక తరలిస్తే కేసులు నమోదు

### స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన తహసీల్దార్

కూసుమంచి, మార్చి 2 (ప్రభాతవార్త) :
కూసుమంచి మండలంలో నిర్వహించబడుతున్న అన్ని ఇటుకబట్టీలు సోమవారం సీజ్ చేసినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. సోమవారం తహసీల్దార్ రవికుమార్ ఆదేశానుసారం మండలంలో నిర్వహించబడుతున్న



తురకగూడెం రోడ్డు, కూసుమంచి, గట్టుసింగారం రోడ్డు, జుజ్జులరావుపేట గ్రామాలలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలకు ఏ ఒక్క అనుమతి లేనందున, అన్ని అనుమతులు పొందిన తరువాతనే వ్యాపారం చేయాలని జిల్లా ఉన్నతాధికారుల సూచనమేరకు సోమవారం నుంచి అన్ని ఇటుక బట్టీలు సీజ్ చేసినట్లు రెవెన్యూ కార్యాలయ వర్గాలు తెలిపారు. సోమవారం నుంచి కూసుమంచి మండలంలో ఇటుక తరలిస్తున్న ట్రాక్టర్లు, ఇటుక బట్టీలలో ఏలాంటి పనులు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తహసీల్దార్ హెచ్చరించినట్లు సంబంధిత గ్రామాల జీపీవోలు తెలిపారు. ఇటుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులకు సమాచారం అందించనున్నట్లు వారు తెలిపారు. అధికారుల మాట పెడచెవిన పెట్టి బట్టీలనుంచి ఇటుక తరలిస్తే ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని నిర్వాహకులకు తెలియజేసినట్లు వారు తెలిపారు.

## పింజరమడుగు లో చేతిపంపులకు మరమ్మతులు

కామేపల్లి, మార్చి 2 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలం పింజరమడుగు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సర్పంచ్ గుగులోత్ బాషా, ఉపసర్పంచ్ విజయ నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి గోపిక ఆధ్వర్యంలో చేతిపంపులకు సోమవారం మరమ్మతు పనులు నిర్వహించారు. వేసవికాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా రిపేరు పనులు నిర్వహించారు. బోర్ మెకానిక్ ఎర్రంబోయిన లక్ష్మీనారాయణ, లోకల్ పంప్ ఆపరేటర్ మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






## విద్యార్థినీలకు అభినందనలు

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త) :
వి ఎం బంజరలో మార్చి ఒకటో తేదీ నిర్వహించిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల విద్యార్థినిలు గోల్డ్ మెడల్స్ సాధించారు. శ్రీవిద్య, తేజస్విని, ఎస్.కె కైరునిసా కరాటేలో మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్ సాధించారు. అను శ్రీజ, సంజన, సిల్వర్ నందిని, సాత్విక బ్రాంజ్ మెడల్ సాధించారు. విజయం సాధించిన వీరికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి బహుమతులను ప్రదానం చేశారు. కరాటే లో విజయం సాధించిన వీరిని నాగుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, కరాటే మాస్టర్ పవన్ కృష్ణ అభినందించారు

## పేటలో కాంప్లెక్స్ స్థాయి బాలమేళ కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, మార్చి 2 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట కాంప్లెక్సు స్థాయి బాలమేళా 2.0 స్థానిక ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించారు. కాంప్లెక్సు పరిధిలోని 14 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సమగ్రఅభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని 1నుండి 5వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, గణితంలలో సామర్థ్య ఆధారిత పరీక్ష నిర్వహించి తరగతికి



ఒక్కరు చొప్పున మండలస్థాయి పోటీలకు ఐదుగురిని ఎంపిక చేశారు. అదేవిధంగా గ్రంథాలయ అభ్యసన నైపుణ్యాలను పరీక్షించేందుకు కథా విన్యాసాన్ని నిర్వహించారు. ఈ పోటీలో అత్యంత ప్రతిభకనబర్చిన ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేశారు. బాలమేళా ముగింపు సభ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పి.హరిత అధ్యక్షతన నిర్వహించి మండలస్థాయికి ఎంపిక అయిన విద్యార్థులకు మెడల్, ప్రశంసాపత్రం, బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో రిసోర్సు పర్సన్లు శ్రీశైలం, పరబ్రహ్మచారి, కాంప్లెక్సు కార్యదర్శి సత్యనారాయణ, సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల వైరా వారి ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

వైరా టౌన్ మార్చి 2 (ప్రభాతవార్త)
నూతనంగా ఎన్నికైన వైరా మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమనాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఎంతో కృషి చేశామని, దీనిలో భాగంగా జైలు జీవితం కూడా గడిపామని, రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన మాకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దొంత నరసింహారావు, షేక్ పాషా, బచ్చు



రమణ, పూర్ణ కంటి రామారావు, మిట్టపల్లి రాఘవరావు, వాసిరెడ్డి రవి, ఎలదండి బాబు, ఓర్సు శ్రీనివాసరావు, కాసుల సతీష్, కుదురుపాక దర్గయ్య, ఆదూరి ప్రేమ్ కుమార్, సంగమేశ్వర ప్రసాద్, గవరవరపు దేవిడ్ రాజు, తదితరులు పాల్గొన్నారు...




# జేవీఆర్‌ఓసి ఉద్యోగులకు పదోన్నతులు..

– సింగరేణి జిఎం చేతుల మీదుగా పదోన్నతి పత్రాలు అందజేత

**సత్తుపల్లి మార్చి 2 ప్రభాతవార్త :**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జేవిఆర్‌ఓసిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు కెరియర్ గ్రోత్ స్కీం ద్వారా 16 మందికి ప్రమోషన్లు కల్పిస్తూ వారికి పదోన్నతి పత్రాలను సింగరేణి జిఎం చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. కెరీర్ గ్రోత్ స్కీం ద్వారా జేవిఆర్‌ఓసీలో 16 మంది ఉద్యోగులకు (హెడ్ ఓవర్ మన్ గ్రేడ్ఏ నుంచి గ్రేడ్ ఏ1 పొందిన వారు 5 మందికి , ఓవర్ మన్ గ్రేడ్‌బి నుంచి హెడ్ ఓవర్ మన్ గ్రేడ్ఏ పొందిన వారు 7 మందికి ,అంతేకాకుండా టైం రేటెడ్ వేకెన్సీలను ద్వారా ఐదు గురు పదోన్నతి పొందినారు. కెరీర్ గ్రోత్ స్కీం ద్వారా కిష్టారం ఓసీ లో ఒకరికి వెల్డర్ కేటగిరీ-4 నుంచి కేటగిరీ - 5 ఆర్ జె వి ఆర్ సి హెచ్ పి లో మెకానికల్ (ఫోర్‌మెన్ ) గ్రేడ్ బి నుంచి ఏ ఒకరికి పదోన్నతులను కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా



హాజరైన సత్తుపల్లి ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ చేతుల మీద ప్రమోషన్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో జేవిఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్ , జె వి ఆర్ ఓ సి, ప్రాజెక్ట్ ఇంజనీర్, ,డి శ్రీనివాసరావు , జె వి ఆర్, ఎస్ ఓ ఎంబి రాజేశ్వరరావు ఓ సి ఎం జి. కళ్యాణ్ రామ్ , ఏ ఐ టి యూ సి బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సుధాకర్ , ఐ ఎన్ టి సి, వైస్ ప్రెసిడెంట్, బి కోటేశ్వరరావు ,ఏ ఐ టి యూ సి పిట్ సెక్రటరీ నరసింహారావు వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హోలీ సంబరాల్లో పాల్గొనండి

**కల్లూరు, మార్చి 02, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని హనుమతాండాలో మంగళవారం కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరవత్ మెహన్ నాయక్ కు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కల్లూరు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ ఉస్మాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి ,వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, సంతాన



వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ దారా రంగా, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల కౌన్సిలర్లు కూడా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొనాలని ఆయన కోరారు.

# పాదయాత్రతో తలంబ్రాలను తీసుకెళ్లిన గోపాలపేట భక్తులు..

**తల్లాడ, మార్చి 02, ప్రభాతవార్త:**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న భద్రాచలం శ్రీ రాములోరి దేవాలయం నుండి తలంబ్రాలు చేసేందుకు గత 15 రోజుల క్రితం వడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపాలపేట రామాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ భక్తులందరూ ఆ వడ్లను గోటితో వలసి ముత్యాల తలంబ్రాలను తయారు చేశారు. సోమవారం ఆ తలంబ్రాలను భక్తులు భద్రాచలం రామాలయానికి తీసుకెళ్లే



కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు పాదయాత్ర ద్వారా తలంబ్రాలను ఎత్తుకొని రాములోరి గేయాలను ఆలపిస్తూ దేవాలయానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వాలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 2:**

జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఉసికెల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. మహోన్నత ఆశయాలతో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి జన సైనికుడు, మహిళలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. దేశంలో ఐదు రాష్ట్రాల్లో సైతం జనసేన పార్టీ సభ్యత్వాలు ముమ్మరంగా సాగుతున్నాయని, మరింత బాధ్యతగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని జనసేన సాదక్, జన



సైనికులను కోరారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జనసైనికులు ప్రమాదవశాత్తు మరణం సంభవించినట్లయితే వారి కుటుంబానికి ప్రమాద బీమా కింద 5 లక్షలు పరిహారం ఇచ్చి కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసేన పార్టీ సాదక్ మరియు జనసైనికులు బాధ్యతగా పనిచేసి వారం రోజుల్లో దిగ్విజయంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కలెక్టర్ వీడుకోలలలో పాల్గొన్న మండల నాయకులుబొజ్జ

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఐఏఎస్ బదిలీల లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను బదిలీ విషయము పార్టీకులకు విధీతమే శనివారం జిల్లా కేంద్రంలోని బదిలీపై వెళ్లిన కలెక్టర్ కు వీడుకోలు కార్యక్రమం జిల్లా కేంద్రంలోని ఘనంగా నిర్వహించి జిల్లాలోని నలుమూలల నుండి వివిధ శాఖల అధికారుల తో పాటు పార్టీ నాయకులు ప్రజా సంఘ ల వారు పాల్గొని కలెక్టర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి చంద్రుగొండ మండలం నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాలోత్ బొజ్జ నాయక్ పాల్గొని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను శాలువాలతో ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రుగొండ మండలం మంచి కలెక్టర్ను కోల్పోయామన్నారు మండలం అభివృద్ధి చెందింది అంటే అందుకు కారణం కలెక్టర్ .....ఎన్ని పనులున్న చంద్రుగొండ మండలంపై ప్రత్యేక దృష్టి సారించి నెలలో కనీసం రెండు సార్లు అయినా మండలంలో పర్యటించి వివిధ సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడంలో ఆయన కృషి ఎంతో ఉంది అన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను అధికారులతో స్వయంగా సమావేశమై ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సీఎం పర్యటన విజయవంతం చేసిన కలెక్టర్ కు జీవితాంతం మా మండలం ప్రజలు రుణపడి ఉంటుం అన్నారు మండలంలో పామాయిల్ మరియు మునగ సాగు చేస్తున్నారు




అంటే దానికి కారణం కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో దాదాపు మండలంలో రైతులు అందరూ పామాయిల్ సాగు క్రమక్రమంగా పెరిగిపోయింది అలానే ప్రభుత్వం ఏ స్కీము పై న అవగాహన కల్పించాలంటే జిల్లాలోనే మొదటగా చంద్రుగొండ మండలంలోని కలెక్టర్ ప్రజలకు స్వయంగా అర్థమయ్యేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలోనే చంద్రుగొండ మండలా కి గుర్తింపు పొందేలా చేపట్టిన కలెక్టర్ ను కోల్పోవడం కాస్త బాధ కరమే అయిన. ఉద్యోగ బదిలీల లో ఒక భాగమే ఎక్కడున్నా సరే ఆయురా ఆరోగ్యాలతో బాగుండాలి ఇంకా అంచెలు అంచెలుగా ఎదుగుతూ ఉన్నతమైన బాధ్యతలు చేపట్టే మంచి అధికారిగా ఎదగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు బన్నీ నాగరాజ్ తో పాటు మరికొందరు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించిన ఎమ్మెల్యే...

- 7, 8, 9, 13, వార్డులలో స్వచ్ఛత పరిశుభ్రత...

**సత్తుపల్లి మార్చి 2 ప్రభాతవార్త :**





సత్తుపల్లి మున్సిపాలిటీలో 7 ,8,9 13 వార్డుల్లో సోమవారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా పై వార్డులలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ భాష ఎన్టీఆర్ నగర్లో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీలు ఆస్తవ్యస్తంగా ఉన్న ప్రాంతాలను ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్, లు ప్రారంభించి ప్రజలు కి పరిసరాలు పరిశుభ్రత గురించి వివరించారు. మున్సిపాలిటీ 7 వార్డు రాజీవ్ కాలనీలో అద్దంకి తిరుపతి సావిత్రి ఈడ వెంకటేశ్వర్లుఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ ,డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ 13 వ వార్డ్ జవహర్ నగర్ కాలనీ లో శ్రీకృష్ణుని గుడి మందిరంలో శ్రీకృష్ణ పరమాత్మ ని, రుక్మిణి దేవి కళ్యాణ మహోత్సవ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ లుపాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కమిషనర్ కే నరసింహం, కౌన్సిలర్స్ జగన్నాథం శ్రీను, శరత్, నజిమా షరీఫ్, ఉప్పు నాగలక్ష్మి ్మ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, మున్సిపల్ సిబ్బంది సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కాషాయనేత మధుసూదన్‌కి అంతిమ వీడుకోలు...

**సత్తుపల్లి మార్చ్ 2 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణానికి చెందినబిజెపి సీనియర్ నాయకులు చక్క మధుసూదన్ రావు సోమవారం మృతి చెందారు. భారతీయ జనతా పార్టీలో సుదీర్ఘ కాలం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన మధుసూదన్ రావు ఆకస్మిక మరణం పార్టీకి తీరంలోటని ఆ పార్టీ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. సత్తుపల్లి పట్టణంలో వారి స్వగృహంలో చెక్కా మధుసూదన్ రావు పార్థివ దేహానికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ రమేష్ పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగ స్వామి, డాక్టర్ పెద్దిరాజు పూలమాల లు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసి, జనసంఘ్ కాలం నుంచే కృషి చేసిన మధుసూదన్ రావు మరణం పార్టీకి తీరని లోటని వారన్నారు. ఆయనకి ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు సంతానం ఉన్నారు.



బిజెపి నాయకుడు
మధుసూదన్‌రావు ఫైల్ ఫోటో



## ప్రపంచంలో శాంతి సౌరభాలు వెల్లివిరియాలి....

**శాంతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...**

**తోటి ప్రజల కష్టసుఖాల్లో తోడ్పాటునందించాలి...**

**అఖిల భారత పీఠాధిపతుల సమాఖ్య అధ్యక్షులు కార్డినల్ బిషప్, డాక్టర్ పూల ఆంథోని...**

**కరుణగిరి పుణ్యక్షేత్రం భక్తులందరి దివ్య క్షేత్రం....**

**ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్...**

**అట్టహాసంగా కరుణగిరి వేడుకల ముగింపు...**

### భారీగా తరలివచ్చిన భక్తులు...

*ప్రభాతవార్త, ఖమ్మం రూరల్*

ప్రపంచంలో అన్ని దేశాల్లో శాంతి సౌరభాలు వెల్లి విరియాలని,ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాలు వల్ల తీవ్ర ప్రాణ,ఆస్తి నష్టం జరిగి అనర్థం కలుగుతుందని ఆల్ ఇండియా బిషప్ ల సంఘం జాతీయ అధ్యక్షులు కార్డినల్ బిషప్, డాక్టర్ పూల అంథోని అన్నారు.మండలంలోని కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల ముగింపు వేడుకలకు కార్డినల్ బిషప్, డాక్టర్ పూల అంథోని ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు అట్టహాసంగా నిర్వహించారు.నాయుడుపేట నుంచి కరుణగిరి పుణ్యక్షేత్రం వరకు భక్తులు కోలాటం,నృత్యాలతో ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంథోని మాట్లాడుతూ... ఇప్పుడు ప్రపంచానికి యుద్ధాలు వద్దని,శాంతి కావాలని కోరారు. ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో ఏసుప్రభు బోధించిన శాంతి మార్గంలో ప్రయాణించాలని సూచించారు.సహనము,సంతోషము,సఖ్యత అలవర్చుకొని ప్రజల విభేదాలు మరిచి ప్రశాంతంగా జీవించాలని కోరారు.కరుణగిరిలో విద్యార్థుల వసతి కోసం గృహ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కోలాటం నిర్వాహకులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పోకబత్తి అనిత,వైస్ చైర్మన్ నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు,పలువురు వార్డు కౌన్సిలర్లు, వికారి జనరల్ ఫాదర్ శౌరి, ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ సురేపల్లి ఐజాక్, కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జాన్నేష్,అసిస్టెంట్ ఫాదర్ ఆంటోనీ రాజ్,ఫాదర్ జయరాజ్,గురువు కొమ్ము అంథోని,ఫాదర్ మ్యాద్యు వరప్రసాద్,పలువురు గురువులు,సిస్టర్లు,సుపీరియర్లు,బ్రదర్ లు,సంఘస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ శిలాఫలకాలు ధ్వంసం చేశారని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.

### హస్నాబాద్ గ్రామంలో ఉద్రిక్త వాతావరణం

*తిరుమలాయపాలెం, మార్చి 02 (ప్రభాత వార్త)*

స్థానిక ఎన్నికలు అనంతరం కూడా మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో రాజకీయ వైషమ్యాలు కొనసాగుతున్నాయి. మండలపరిదిలోని హస్నాబాద్ గ్రామంలో అంబేద్కర్ వివాదం కాస్త రాజకీయ రంగుగా మారుతుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన అంబేద్కర్ కమిటీ రాజకీయ కారణంగా రెండు గ్రూపులుగా ఏర్పడి గ్రామంలో వివాదాలకు కారణంగా ఘర్షణలకు దారితీసే పరిస్థితిని నెలకొల్పుతున్నారు. ఆదివారం రాత్రి ఇద్దరు వ్యక్తులు అంబేద్కర్ విగ్రహ కమిటీ శిలాఫలకాలు ధ్వంసం చేశారని అంబేద్కర్ కమిటీలో విడిపోయిన ఒక వర్గం సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు దర్యాప్తు కొరకు ఘటన స్థలానికి చేరుకునే లోపు ఇరు వర్గాలు మధ్య అక్కడ ఉద్రిక్త నెలకొంది. దీంతో గ్రామంలో ఆందోళన నెలకొనగా, వెంటనే పోలీసులు రంగంలోకి దిగి గొడవ కాస్త సద్దుమణిగింది. స్థానికుల ద్వారా వివాదాలకు పూర్తి కారణాలపై ఎస్ఐ కూచిపూడి జగదీష్ అన్ని కోణాల్లో ఆరాధిస్తున్నారు.



## ఎంజిజి 385 తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి: ఏవో సీతారామరెడ్డి

*.తిరుమలాయపాలెం,మార్చి 02(ప్రభాత వార్త)*

మండల పరిధిలో పాతర్లపాడు రెవెన్యూ పరిధి గోల్ తండా గ్రామంలో జాతీయ ఆహార భద్రత పోషకాహార పథకాల ద్వారా రైతులకు సరఫరా చేసిన పెసర పంటలను మండల అధికారి ఏవో క్షేత్రస్థాయిలో పరిశీలన



చేశారు. ఎంజిజి 385 పెసర రకాలు ఖరీఫ్రబీ, వేసవి వంటి అన్ని కాలాల్లోనూ సాగు చేయడానికి అనుకూలమైనదని మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి అన్నారు. ఇవి 7075 రోజుల్లో చేతికొచ్చే స్వల్పకాలిక పంటలుపల్లాకు తెగులును తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తాయని రైతులకు వివరించారు. ఈ రకం ఎకరాకు 12 నుండి 14 క్వింటాల వరకు దిగుబడి వస్తుందని వారు తెలిపారు. సుమారు ఎనిమిది నుండి పదివేల వరకు పెట్టుబడికి అవుతుందని,అన్ని పెట్టుబడును పోను 50 వేల నుండి లక్ష రూపాయల వరకు మిగులుతాయని ఏవో రైతులకు వివరించారు. ఈ రకాలు లాభదాయకమైనవి, పప్పుధాన్యాల సాగుకు ఉత్తమమైనవి వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నవనీత రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

రంజాన్ మాసం పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నేలకొండపల్లి లోని జమా మసీద్ నందు భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



భక్త రామదాసు సర్వీస్ సొసైటీ చైర్మన్ పచ్చ తిరుపతయ్య, సెక్రటరీ గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, సదర్ ఎండి మహబూబ్ అలీ, షేక్. సుభానుమియ, ముస్లిం పెద్దలు జమాల్ సాబ్, ఎండి వాజీద్, షేక్. రహీం, షేక్. ఖాళిద్, షేక్. మస్తాన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ప్రతినిధులుగెల్లా జగన్ మోహన్ రావు, వల్లంచెట్ల భాస్కరరావు, కొడూరీ వెంకటాచారి, కొత్త వేణుబాబు, షేక్. ఖాసిం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ వితరణ

*కూసుమంచి, మార్చి 2 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామపంచాయతీకి గ్రామానికి చెందిన వంగూరి వెంకటనారాయణ రూ.70వేలవిలువ గల ఫ్రీజర్ బాక్స్ సర్పంచ్ మేడేపల్లి విజయ, ఉపసర్పంచ్ శీలం జానయ్య, పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్, వార్డు సభ్యుల సమక్షంలో వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా దాత వెంకటనారాయణ మాట్లాడుతూ గ్రామంలోని వ్యక్తులు ఎవరైనా అనారోగ్యంతో, ప్రమాదాల వల్ల, మరే ఇతర కారణాలతో మరణించినా భౌతికకాయం ఉంచడానికి ఫ్రీజర్ బ్యాక్స్ లేక వేరే గ్రామాలపై ఆధారపడాల్సి వస్తుందని గమనించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ బాక్స్ గ్రామపంచాయతీ నిర్వహణలో గ్రామస్తులకు అందుబాటులో ఉండే విధంగా పాలకమండలి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి బాక్స్ నిర్వహణ చూసుకుని పేదలు, మధ్యతరగతి ప్రజల ప్రయోజనార్థం ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామంలోని పేదలు, నిరుపేదల అవసరాలను పరిగణలోకి తీసుకుని గ్రామానికి చెందిన వంగూరి వెంకటనారాయణ అందించిన ఈ సహకారం మరువలేనిదన్నారు. గ్రామంలోని ప్రజల అవసరం నిమిత్తం ఫ్రీజర్ బాక్స్ అందజేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.






## కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

**కుల దురహంకార హత్యలకు కొమ్ము కాస్తున్న ప్రభుత్వం**

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు వెల్లడి**

*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో కీర్తన కుటుంబంపై దాడి చేసి, 2నెలల పసిపాపని హత్య చేసిన పెత్తందారులందరినీ వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యా నేరం క్రింద కేసు పెట్టి కఠినంగా శిక్షి ంచాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన కుల దూరహంకార దాడులను, హత్యను ఖండిస్తూ పెత్తందారులను కఠినంగా



శిక్షి ంచాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రాత్రి అనాసాగరం, మోటాపురం గ్రామాల్లో డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ!! సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల దూరహంకార హత్యలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని విమర్శి ంచారు. అందుకు నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటనే ప్రత్యక్ష సాక్షం అన్నారు. దైవదర్శనానికి వెళ్లిన కీర్తి అనే మహిళ తన రెండు నెలల పసి పాప, తమ్ముడుతో సహా దర్శనానికి వెళ్ళగా దర్శనానికి టికెట్ తీసుకొని రావాలని అడిగారన్నారు. టికెట్ ఇవ్వండి డబ్బులు ఇస్తామని కీర్తి అడగటంతో అక్కడ ఉన్నటువంటి పెత్తందారులు రెడ్డి కులస్తులు మహిళ అని చూడకుండా ఆమెని అసభ్య పదజాలంతో దూషించి తన తమ్ముడిని గదిలో బంధించి రెండు నెలల పసికందును అత్యంత అమానుషంగా కాలితో తన్ని పాప మరణానికి కారణమయ్యారన్నారు. కుల అహంకారుల దాష్టికానికి బలైన చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే స్థానిక సర్పంచ్ పై కేసు నమోదు చేయాలని, కేసుపై నిరక్ష ్యం వహించిన సబ్ ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిరసనలు ఉదృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి రాసాల నవీన్, డీవైఎఫ్ఐ పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు భూక్య వనజ రాథోడ్, ఒక్కంతల ప్రతాప్, జిల్లా కమిటీ సభ్యులు చీర్ల చక్రి, డివిజన్ కమిటీ సభ్యులు నగేష్, సెల్వరాజ్, నాగార్జున్!!మండల కమిటీ సభ్యులు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 800 మంది భక్తులకు అన్నదానం

*నేలకొండపల్లి మార్చి 2 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామం లోని శ్రీవైద్యనాథ స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా స్వామివారి కళ్యాణం జరిగింది. శ్రీ స్వామివారి కల్యాణం జరిగి నేటికీ దాదాపు 16 రోజులు అయింది. ఈ 16 రోజుల పండుగను పురస్కరించుకుని సోమవారం శ్రీ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాదాపు 800 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ, ఆలయ పూజారి పురాణం దివాకర్, పలువురు గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దుబాయ్‌లో ఇరుక్కుపోయిన మంత్రి తుమ్మల

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :
ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం పశ్చిమాసియాను వణికిస్తోంది. ఆ యుద్ధ ప్రభావం ప్రపంచంలో అనేక దేశాలపై పడుతుంది. ముఖ్యంగా మన దేశం నుండి ఇతర దేశాలకు వెళ్లాలంటే గల్ఫ్ దేశాల మీదుగా వెళ్ళాల్సి ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న తమ బంధువులు, స్నేహితుల ఏ విధంగా ఉన్నారోనని ఖమ్మం నగరానికి చెందిన పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుబాయ్, కువైట్ ఖతార్ లాంటి దేశాలలో ఖమ్మం నగరానికి చెందిన పలువురి బంధువులు నివసిస్తున్నారు. ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా సంయుక్తంగా చేస్తున్న దాడుల నేపథ్యంలో వారి పరిస్థితిపై ఇక్కడ



వారు వాకబ్ చేస్తున్నారు. గల్ఫ్ దేశాలపై జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రెండు రోజులుగా నగరంలోని పలువురు భయాందోళన గురిచేస్తుంది అదే విధంగా ఖమ్మం శాసనసభ్యుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 5 రోజుల క్రితం దుబాయ్ వెళ్లారు. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో విమాన సర్వీసులు అన్ని రద్దు చేయడం వలన మంత్రి తుమ్మల అక్కడే ఉండిపోయారు. వైద్యుడైనా తన అల్లుడు శేఖర్ ఒక సెమినార్ లో పాల్గొనేందుకు దుబాయ్ వెళ్ళగా తిరుగు ప్రయాణంలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఆయనకు అక్కడే వైద్యం అందుతుండడంతో మంత్రి తుమ్మల తన కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్ వెళ్లారు. ఆ తర్వాత యుద్ధ పరిణామాలు చోటు చేసుకోవడంతో అక్కడే ఉండి పోవాల్సి వచ్చింది. ప్రస్తుతం తనకు ఎలాంటి ఇబ్బంది లేదని మంత్రి తుమ్మల వెల్లడించారు.. అదేవిధంగా కతర్ లో నివసిస్తున్న తమ బంధువులు క్షేమంగానే ఉన్నట్లు నగరంలోని చెరువు బజారుకు చెందిన పలువురు పేర్కొన్నారు.



## ఖమ్మం ఆర్డిఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :
ఖమ్మం రెవిన్యూ డివిజనల్అధికారిగా (ఆర్డీఓ)ఎన్ శ్రీనివాస్ సోమవారం కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిశారు. సమీకృత కలెక్టరేట్ భవనంలో కలెక్టర్ ను కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సహజసిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు

**ఇతరులకు ఇబ్బందులను కలిగించకుండా జరుపుకోవాలి**

**బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు**

**ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం, మార్చి 2 ప్రభాతవార్త
హోళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలం దరికీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుభాకాంక్షలు తెలిపుతూ హోళీ పండుగను సాంప్రదాయ బద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను



మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు. ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలు, రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. ప్రధాన కూడళ్లలో మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని, చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, సురక్షితంగా హోళీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## ఇంటర్మీడియట్ పరిక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, మార్చి 2 ప్రభాతవార్త



జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం పరీక్షా కేంద్రం, తెలంగాణ సామాజిక సంక్షేమ నివాస పాఠశాల బాలుర విభాగంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించారు. పరీక్షలు నిబంధనల మేరకు, ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా సమీక్షి ంచారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పనితీరు, అభ్యర్థుల హాజరు నమోదు విధానం, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ, ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరచడం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాసేందుకు తగిన డెస్కులు, సరైన లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించబడుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ గణితశాస్త్రం పేపర్-1ఏ, వృక్షశాస్త్రం పేపర్-I మరియు రాజకీయ శాస్త్రం పేపర్-I పరీక్షలకు జనరల్ విభాగంలో 8,429 మంది, వృత్తివర (వొకేషనల్) విభాగంలో 1,860 మంది కలిపి మొత్తం 10,289 మంది అభ్యర్థులకు హాజరు కేటాయించగా, అందులో 9,786 మంది హాజరై, 503 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని స్పష్టం చేశారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే క్రమశిక్షణ, అప్రమత్తత మరియు పారదర్శకతతో నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదుపరి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీ లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల

**నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, మార్చి 2 ప్రభాతవార్త:
శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా సోమవారం ఐడీఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పి ంచారు. అనంతరం మాట్లాడుతూ... శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని అన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన ధన్వాడ గ్రామ సర్పంచ్‌గా పలు మార్లు సేవలందించారు. 1980లలో మరియు 1990ల ప్రారంభంలో మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు. స్పీకర్‌గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమా లను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన



నాయకుడిగా గుర్తింపు పొందారు. సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని, సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయని కలెక్టర్ తెలిపారు. 1999 ఏప్రిల్ 13న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో జరిగిన ప్రమాదంలో ఆయన దుర్మరణం చెందారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పనుల జాతర !

**ఖరారైన వీ.బీ.జీ.రామ్ జీ వార్షిక లక్ష్యం.**
**అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యం.**
**కూలీల వేతనాల చెల్లింపులో నూతన ప్రక్రియ.**
**అక్రమాలకు చెక్ పెట్టనున్న అధికారులు.**
**హాజరు నమోదుకు ఫేస్ రికగ్నైజ్ సిస్టం.**

*ఏన్కూరు,మార్చి 02, ప్రభాతవార్త :*

ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతంగా..పారదర్శకంగా అమలు చే సేందుకు కేంద్ర ప్రభుత్వం..ఎంజీఎన్ ఈజీఎస్ పేరు మార్చి..ఇక భారత్ గ్యా రెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అవిజీక మిషన్ గ్రామీణ్ (వీ.బీ.జీ.రామ్.జీ )గా మారుస్తూ గత ఏడాది డిసెంబర్ లో ఉత్తర్వులు జారీ చేసింది.ఈ పథకానికి సంబంధించిన 2026..2027 ఆర్థిక సంవత్సరం లక్ష్యాన్ని అధికారులు రూ పొందించారు.ఖమ్మం జిల్లాలో జాబు కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 125 రో జులు పని దినాలు కల్పించేందుకు అంచనా వ్యయ ప్రణాళిక ఖరారైంది.ఉపా ధి హామీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన సాం కేతిక పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తెచ్చింది.గ్రామీణ ప్రాంతాలలో ఏడాది పొ డవునా పనులు కల్పించడంతో వ్యవసాయ పనులకు..కూలీల కొరత తీవ్రత రమవుతుంది.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి కుటుంబానికి..ఏడాదిలో 60 రోజులు మాత్రమే ఉపాధి పనులు నిలుపుదల కల్పించేలా కేంద్ర ప్రభుత్వ నిర్ణ యం తీసుకుంది.దీంతో వ్యవసాయ పనులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. చేపట్టే పనుల్లోను కొంత మార్పులు చేసింది.ప్రజోపకరమైన..దీర్ఘకాలిక ప్రయో జనం ఉండే పనులకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చింది.గతంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి నిధులు ఇవ్వగా..ఈ దఫా పథకం రాష్ట్ర ప్రభుత్వం సైతం నిధు లు మంజూరు చేసేలా నిబంధన విధించింది.కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు 60..40శాతం నిధులు ఈ పథకానికి ఖర్చు చేయనున్నాయి.కూలీలకు ఏ మేరకు వే తనాలు సకాలంలో అందుతాయనే విషయంలో సంధిగదత నెలకొంది.కొత్తని బంధనలకు అనుగుణంగా నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు జిల్లాగ్రా మీణ అభివృద్ధి శాఖ అధికారులు సమాయత్తవ ఎవుతున్నారు.

**అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యం..**

గ్రామీణ అభివృద్ధి శాఖ2026..2027 వార్షిక లక్ష్యాన్ని ఖరారు చేసింది.క్షేత్ర స్థాయి అధికారులు గత ఏడాది అక్టోబరు రెండో తేదీన పనుల గుర్తింపు ప్ర క్రియను ప్రారంభించి..డిసెంబర్ నెలలో పూర్తి చేసింది.గ్రామపంచాయతీలలో గ్రామసభలు..నిర్వహించి గుర్తించిన పనులకు ఆమోదించి మండల పరిషత్ కార్యాలయాలకు అక్కడ నుంచి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు వార్షిక ప్రణా ళిక అంచనాలను పంపారు.దీంతో ఏప్రిల్ నెల నుంచి..మొదలయ్యే నూతన ఆర్థిక సంవత్సరం నిధులతో వీ.బీ.జీ.రామ్.జీ పథకం పనులు జరగనున్నాయి.ఇప్పటికే వంద రోజులు పని దినాలు పూర్తి చేసిన కుటుంబాలకు వచ్చేఆ ర్థిక సంవత్సరం నుంచి..క్రొత్త పని దినాలు మంజూరు కానున్నాయి.జాబు కా ర్డు కలిగిన ప్రతి కుటుంబానికి..125 రోజుల పని దినాలను ఫీల్డ్ అసిస్టెంట్లుఅ మలు చేస్తారు.పథకం కింద 126 రకాల పనులకు అనుమతి లభించింది.ఈ నేపథ్యంలో కూలీల అవసరం ఉన్న పనులన్నింటినీ వేసవిలో ముమ్మరంగాకొ నసాగించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.అయితే ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు చేపట్టిన పనులను కేంద్ర బృందం ఇటీవల జిల్లా లో పర్యటించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచింది.ఈ సందర్భంగా తయారుచేసిన నివేదికను కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖకు అందజేయనున్నారు.గ్రామీణ కూలీల వలసల నివారణ కోసం పథకం అవశ్యకత..ఆర్థిక ప్రోత్సాహం..ఏ మేర కు ఉండాలనే దానిపై కేంద్ర బృందం అంచనా వేసింది.నిధుల దుబారాను అరి కట్టి అభివృద్ధి పనులకే ప్రాధాన్యం కల్పించాలన్న ఆదేశాలు జారీ చేయగా..ఆ మేరకు పనులను పకడ్బందీగా నిర్వహించేలా అన్ని విభాగాల అధికారులకు మోలిక ఆదేశాలు జారీ అయ్యాయి.

**పీ.ఆర్.ఎస్ తో అక్రమాలకు చెక్..**

కూలీల హాజరు నమోదు..వేతనాల చెల్లింపులో అక్రమాలను నియంత్రించేం దుకు సీఆర్ డీ సరికొత్త టెక్నాలజీని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది.ఇ ప్పటివరకు అమలులో ఉన్న పర్సన్ రికగ్నైట్ సిస్టమ్ (పీ.ఆర్.ఎస్ )ద్వారా కూలీల హాజరు నమోదు ప్రక్రియను అమలు చేశారు.జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు.2026..2027 ఆర్థిక సంవత్సరం నుంచి దీనిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని..కేంద్రం భావిస్తుంది.ముఖ ము..ఐరిష్..ఆధారంగా హాజరు నమోదు కానుంది.దీంతో పథకం అమలులో పారదర్శకతకు బీజం పడింది.



# దుబ్బతండ పంచాయతీలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

*కారేపల్లి మార్చి 2 ప్రభాతవార్త*

సింగరేణి మండల పరిధిలోని దుబ్బతండ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ ఆంగోత్ మత్రు పార పట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో దోహదపడుతుందని, కూలీలు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని కోరారు.గ్రామంలో రహదారుల మరమ్మత్తులు, చెరువుల శుభ్రత, కాలువల నిర్మాణం, చెట్లు నాటడం వంటి అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులు గ్రామ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఉపయోగపడతాయని చెప్పారు.వేసవి తీవ్రత దృష్ట్యా పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పనులు నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని, గ్రామ ప్రజలందరూ కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.



# ముచ్చర్ల సర్పంచ్ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలు పరిశుభ్రం

*కామేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జా టోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసరాలను సోమవారం పరిశుభ్రపరిచారు.కాలనీ వాసుల సౌకర్యా ర్థం రహదారిని ఏర్పాటు చేశారు.అనంతరం ఉపాధి హామీ నర్సరీ వద్ద షేర్ నెట్ వేయడం జరిగింది.పంచాయతీ కార్యదర్శి పి.అనురా ధ, పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతులు అవగాహన పెంచుకోవాలి

*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

ప్రకృతి వ్యవసాయం పై రైతులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ వెల్లడించారు. సోమవారం చెన్నారం గ్రామం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. అనంతరం రైతులతో ప్రత్యేక సమావేశం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏవో యం.రాధ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంను ప్రోత్సాహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వలన భూమికి జీవశక్తి పెరుగుతుందని అన్నారు. నీటి నిలువలు, మట్టి నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని అన్నారు. పంటలకు మంచి గిరాకి వస్తుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయానికి జీవ ఎరువులు. వర్మి కంపోస్టు, గోమూత్రం, ద్రవ జీవామృతం వివిధ రకాలు వాడాలని ఆమె చెప్పారు. ప్రతీ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారం గ్రామ సర్పంచ్ బట్టపోతుల నాగమణి, వ్యవసాయ విస్తీరణాధికారి దుర్గాభవాని, గ్రామ పెద్దలు, రైతులు మానుకొండ శ్రీనివాసరావు, మంకెన వెంకటేశ్వరరావు, పుల్లయ్య, శ్యాము, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 6, 7 న జరిగే జాతీయ సదస్సులను జయప్రదం చేయండి

**వివిధ రాష్ట్రాలకు చెందిన 60 మంది ప్రతినిధులు, కాకతీయ యూనివర్శిటీ వీ.సీ.ప్రతాపరెడ్డి రాక**

*నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:*

ఈనెల 6, 7వ తేదీలలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జరుగునున్న జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ఎకోస్ ఆఫ్ ది పాస్ట్ బీమ్స్ ఆప్ లైట్ ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్ అనే అంశం పై జాతీయ సదస్సు




నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక కాలేజీ లో తొలిసారిగా పీఎమ్ ఉషా(రూసా). తెలంగాణ ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి సదస్సు కు వివిధ యూనివర్శిటీ, కళాశాలలకు చెందిన ప్రతినిధులు హజరు కానున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన మొత్తం 60 మంది ప్రతినిధులు రానున్నట్లు తెలిపారు. జాతీయ సదస్సు ను కాకతీయ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రతాపరెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాతీయ సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ నర్సింగ్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.నారాయణస్వామి, డాక్టర్ ఆర్ వెంకటరాజం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎన్. వెంకన్న, డాక్టర్ ఎస్. శ్యాంప్రసాద్, ఇతర అధ్యాపకులు తదితరులుపాల్గొన్నారు.